# తానా పత్రిక

**Telugu Association of North America**

❖ Volume - 30 ❖ Issue - 7 ❖ May 2023




# NTR
## ఎన్.టి.ఆర్
## శతజయంతి

# We congratulate

# TANA

**on it's**

**Successful completion of**

# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™


*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068


EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Volume-30 Issue-7
May 2023

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com


*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA





ముఖచిత్రం
శత వసంతాల
నందమూరి తారకరామారావు



అలరించిన మనో
సంగీత విభావరి
16



Remembering
NTR
20

TANA Pittsburgh
Indoor Circket League
18



తెలుగు సొరుషానికి
ప్రతీక
26





వంశీ-ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి
లేడీస్ టైలర్- 1
46


## ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 06
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12

తానా ఆదరణ
లాప్‌టాప్‌ల పంపిణీ ... 14

నివాళి - కేతు విశ్వనాథ రెడ్డి
- సన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి ... 36

కథ - రెక్కలు
- కేతు విశ్వనాథ రెడ్డి ... 38

*Poem* - Dear martyr,
- *Haasini Paparaju* ... 60

ఔను, వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు!
- శ్రీ అట్లూరి & జలపతి ... 62



# సంపాదకీయం

తానాపత్రిక పాఠాకులకీ, సభ్యులకీ, అందరికీ మెమోరియల్ డే శుభాకాంక్షలు!

ఈ నెల 28న తెలుగువారి ప్రియతమ నాయకుడూ, ఆరాధ్య నటుడూ ఎన్.టి. రామారావు శత జయంతి. నాలుగైదు తరాల తెలుగువారిని ప్రభావితం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. సినిమా అయినా, రాజకీయమైనా వ్యక్తుల ఎడల సదా గౌరవాన్ని స్థాయితో సంబంధం లేకుండా చూపి అందర్నీ గౌరవించిన వ్యక్తి. త్రిశత చిత్ర నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా ఎన్నో అవతారాలు పోషించినా, రాజకీయ జీవితంలో ముఖ్యంగా ఆఖరిదశలో కష్టాలు పడడం కలచివేస్తుంది. తెలుగుతనాన్ని సంకేతంగా ధరించిన వ్యక్తి రామారావు. ఒక్క మాటలో చెప్పాలంటే తెలుగువారి ఆరాధ్య దైవం.

తెలుగుభాషన్నా, సాహిత్యమన్నా రామారావుకి అమితమైన ప్రేమా గౌరవం. తెలుగువారి బావుటాని ఢిల్లీ కోటలపై రెపరెపలాడించిన వ్యక్తి. ఈ శతజయంతి నందమూరి తారక రామారావు పట్ల ప్రేమా అభిమానంతో జరుపుకోవడం కన్నా, తెలుగువారు తమని తాము గౌరవించుకునే ఒక సంతోష సమయం.

అలాగే ఈ సంవత్సరం ప్రముఖ చలనచిత్ర గాయకుడు ఘంటసాల వేంకటేశ్వరరావు శతజయంతి కూడా. ఘంటసాల, రామారావూ ఇద్దరూ మేరు పర్వతాల్లాంటి కళాకారులు.

తన గాత్ర మాధుర్యంతో ఇప్పటికీ తెలుగువారిని అలరింపజేస్తున్న ఘంటసాల సదా స్మరణీయుడు. తెలుగు సినిమా పాటకి కావ్య గౌరవం కల్పించిన వ్యక్తి ఘంటసాల. పాటని భావయుక్తంగా, స్వర శుద్ధంగా పాడడంలో ఘంటసాలకి సాటి లేరు. ఆయన పాడిన సినిమా పాటలన్నీ ఒకెత్తు, స్వీయ సంగీతంలో సమకూర్చిన భగవద్గీత మరొక ఎత్తు.

తానా 2023 సమావేశాలు జూలై 7,8.9 తేదీలలో ఫిలడెల్ఫియా నగరంలో జరుగుతాయి. తెలుగు రాష్ట్రాల నుండి అనేకమంది అతిథులూ, కవులూ, కళాకారులూ విచ్చేస్తారు. ఈ సమావేశాల జ్ఞాపికగా ఒక ప్రత్యేక సంచిక (సావనీరు)ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది తీసుకొస్తున్నాము.

తానా సభలకి అందరూ విచ్చేస్తారని ఆశిస్తూ...

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

# President's Message



**ANJAIAH CHOWDARY LAVU**
***President - 2021-23***

తానాపత్రిక కార్యవర్గానికీ, సభ్యులకీ అందరికీ మెమోరియల్ డే శుభాకాంక్షలు!

ప్రతీ రెండేళ్లకోసారి ఘనంగా జరుపుకునే తానా సమావేశాలు ఈసారి జులై 7,8,9 తేదీలలో ఫిలడెల్ఫియా నగరంలో జరుగుతాయి. తెలుగువారి ఆరాధ్య నటుడూ, తెలుగువారి ఖ్యాతిని ఢిల్లీలో మారుమ్రోగించిన ప్రియతమ నాయకుడూ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు ఈ సమావేశాల్లో జరుపుకుంటున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను.

అంతేకాకుండా ఈ సభలకి ముఖ్య అతిధిగా శ్రీ నందమూరి బాలకృష్ణ కుటుంబ సమేతంగా విచ్చేస్తున్నారని తానా కార్యవర్గం తరపున తెలియ జేస్తున్నాను.

ఈ సమావేశాలకి తెలుగు రాష్ట్రాల నుండి అనేకమంది అతిధులూ, కవులూ, కళాకారులూ, గాయకులూ విచ్చేస్తారు.

సంగీత దర్శకుడు శ్రీ ఇళయరాజా, శ్రీమతి చిత్ర బృందంతో సినీ సంగీత విభావరి ఈ సమావేశాల ప్రత్యేకత.

వీరేకాకుండా దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ షో కూడా నిర్వహిస్తున్నాము. యువత కోసం ప్రత్యేకంగా పెట్రీషియా బ్యాండ్ ప్రోగ్రాము కూడా వుంది.

ఇవేకాకుండా ఎంతోమంది నటులూ, రాజకీయ ప్రముఖులూ, కవులూ కళాకారులూ విచ్చేస్తున్నారు.

ఈ సమావేశాల సందర్భంగా వివిధ అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నాము. తెలుగు సాహిత్య విభాగంలో పిల్లలకి కథల మీద ఆసక్తి కలిగించాలని కథాకేళి పోటీని నిర్వహిస్తున్నాము. అలాగే రైటింగ్ కాంపిటీషన్, చదరంగం పోటీలూ, ఆటల పోటీలు, రీల్స్ కాంపిటీషన్- ఇలా ఎన్నో పోటీలు నిర్వహిస్తున్నాము.

ఇవి కాకుండా ఎప్పటిలాగే తానా సేవా కార్యక్రమాలు నిరాటంకంగా జరుపుకుంటున్నాము. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ క్యాన్సర్ క్యాంపులు నిర్వహిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నాము.

తానా సాంస్కృతిక సిరులు కార్యక్రమంలో భాగంగా ప్రతీ నెలా తానా సాహిత్య వేదిక కార్యక్రమంలో అనేమంది సాహిత్యకారులతో విన్నూత్నమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము.

చివరగా- మీరందరూ కుటుంబ సమేతంగా తానా 2023 సమావేశాలు దిగ్విజయంగా జరుపుకోవడంలో భాగస్వాములు కావాలని తానా కార్యవర్గం తరఫున సవినయంగా ఆహ్వానిస్తున్నాను.

మీ

**అంజయ్య చౌదరి లావు**

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*



**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*



**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Tagore Mallineni**
*Media Coordinator*




**Srinivas Kukatla**
*Event Coordinator*




**Srinivas Yalavarthy**
*Membership Benefits Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*





# REGIONAL COORDINATORS



**Nagamalleswara Panchumarthi**
*Appalachian*



**Srinivas Vuyyuru**
*Capital*



**Sateesh Kommana**
*DFW*



**Sunil Koganti**
*Mid-Atlantic*



**Hanumantha Cherukuri**
*Midwest*



**Pradeep Kumar Gaddam**
*New England*



**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*



**Srinivas Gogineni**
*North*




**Sai Bollineni**
*North Central*



**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*



**Ravichandra Vadlamudi**
*Ohio Valley*



**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*



**Kishore Yarlagadda**
*South Central*




**Ratna Prasad Gummadi**
*South West*




**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*




**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*




**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*




**Srikanth Polavarapu**
*Treasurer*



**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Viswanath Nayunipati**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee - Non Donor*



**Purushotham C Gude**
*Trustee - Non Donor*



**Vinay Maddineni**
*Trustee - Non Donor*



**Srinivas Oruganti**
*Trustee - Non Donor*



**Sumanth Ramsetti**
*Trustee*



**Vidyadhar Garapati**
*Trustee - Donor*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

---

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________________________

Address: ______________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________________________

Billing Address: ______________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA




# TELEHEALTH PLATFORM

## BY BOARD CERTIFIED EXPERT DOCTORS

**CONNECTING PATIENTS WITH DOCTORS ANYWHERE IN THE WORLD**

**EVERY SUNDAY**
**9:00 AM to 11 AM EST || 7:30 PM to 9:30 PM IST**



### Services Available:

- Family Medicine
- Internal Medicine
- Cardiology
- Orthopedics
- Pediatrics
- Psychologist
- Critical Care / Neurocritical Care / Sleep Medicine



Register yourself and join the Zoom call to get advice from expert doctors from USA, UK, INDIA etc.

**Registration Link:**
**www.eglobaldoctors.com**

eGlobalDoctors
Care for better life



## ANJAIAH CHOWDARY LAVU, President

| | | |
|---|---|---|
| **RAJA KASUKARTHI**<br>Community Services Coordinator | **BHARATH MADDINENI**<br>Joint Treasurer | **HITESH VADLAMUDI**<br>International Coordinator |
| **VENKAT MEESALA**<br>SouthEast Regional Coordinator | **SASHIDHAR JASTY**<br>TANA Cares Chair | **NAGESH DODDAKA**<br>Visitor Insurance & Medical Services Chair |

## తానా ఆదరణ

# లాప్‌టాప్‌ల పంపిణీ



తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ధ్రువతార 'ఎన్టీఆర్'కి శత జయంతి నివాళి. ఖమ్మం KLCలో ఎన్టీఆర్' శత జయంతి సందర్భంగా తానా ఫౌండేషన్, సామినేని ఫౌండేషన్, మిత్ర కేర్ ఫౌండేషన్ వారు సంయుక్తంగా, తానా ఒహాయో వాలీ, తానా ఫౌండేషన్ సహకారంతో ఖమ్మంలోని ప్రభుత్వ కళాశాలలలో చదివి రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన 6 విద్యార్థులకు Dell i5 లాప్‌టాప్‌లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయ్ తాళ్లూరి, యాక్టర్ శ్రీనివాసరెడ్డి, కురెళ్ల ప్రవీణ్, రవి దొడ్డ, కృష్ణ కర్నాటి, ఇతర నగర ప్రముఖులు పాల్గొన్నారు. దాతలు రవి సామినేని, కురెళ్ల ప్రవీణ్, వెంకట్ యార్లగడ్డలకు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.


(జ్యోతిష్యరత్న)
శ్రీధర్ గురూజీ గారు

సెల్: (+91)83281 86500
(+91)76618 40946

JMR

జ్యోతిష్యాలయం

(Astrologer)

విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్ళి, వ్యాపారం, వ్యవసాయం, రియల్ ఎస్టేట్, రాజకీయం, కోర్టు సమస్యలు, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, సంతానం లేకపోవడం, మనశ్శాంతి, లక్ష్మీ శాంతి, విడాకులు, శత్రుభయం, భార్య భర్తల మధ్య గొడవలు రావడం, నమ్మిన వ్యక్తులు దూరం కావడం లేదా మోసం చేయడం.

ఎటువంటి సమస్యలకైన 100% పరిష్కారం చేయబడును.

WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



**HEALTH INSURANCE FOR IT COMPANIES**

**BUSINESS INSURANCE**

**VISITORS INSURANCE**



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

# అలరించిన మనో సంగీత విభావరి

ఉత్తర అమెరికాలోని డెలావేర్ రాష్ట్రం, విల్మింగ్టన్ నగరంలో మే 5వ తేదీన మిడ్ అట్లాంటిక్ విల్మింగ్టన్ తానా సభ్యులు నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమం ప్రవాస తెలుగువారిని ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కలైమామణి డా. నాగూర్ బాబు (మనో) తన కమనీయ వీనుల విందైన గాత్రంతో శ్రోతలను పరవశింపజేశారు.

ఈ సందర్భంగా విల్మింగ్టన్ నగర సమన్వయకర్త (Wilmington City Coordinator) లక్ష్మణ్ పర్వతనేని మాట్లాడుతూ తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, హిందీతో పాటు పలు భాషల్లో సుమారు పాతికవేలకు పైగా పాటలు పాడినందుకుగాను, మనోగారికి రిచ్‌మండ్ గాబ్రియేల్ యూనివర్సిటీ 2023, ఏప్రిల్ 16న గౌరవ డాక్టరేట్ అందించడం హర్షణీయం అని అన్నారు. ఈ వేడుకను పురస్క

















రించుకుని మనోగారికి పూలగుచ్ఛలు సమర్పించి శాలువాతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. మనోగారు మాట్లాడుతూ, ఇంతమంది సంగీత ప్రేమికుల ముందు గాన ప్రదర్శన ఇవ్వడం ఎంతో ఆనందాన్ని కలిగించింది అని, తనకు తానాకు ఉన్న బంధం విడదీయనిది అని అయన అన్నారు.

ఈ కార్యక్రమానికి సత్య అట్లూరి, హను తిరుమల రెడ్డి, భాస్కర్ మలినేని, లక్ష్మీకాంత్ కోయ, విశ్వనాథ్ కోగంటి,ఫణింద్ర గొట్టిపాటి, ప్రకాష్ ఘంటా, రవి లింగ, ఆశీష్ కంచర్ల, మన్సూర్, షబ్బేర్ షేక్ తదితర తానా సభ్యులు పాల్గున్నారు.







# TANA Pittsburgh Indoor Cricket League

Cricket is more than just a sport. It has become a way of life for millions of people worldwide, fostering a spirit of sportsmanship and camaraderie that transcends borders and cultures. Since 2019, the Pittsburgh Indoor Cricket League (PICL) has been running its indoor cricket league, and now, together with the Telugu Association of North America (TANA), they have organized a cricket tournament that will bring together cricket enthusiasts from all communities and borders.

The tournament featured teams representing India, Pakistan, Bangladesh, and Sri Lanka, providing a platform for players to showcase their talent, skills, and promote cross-cultural exchange. TANA and PICL recognize the importance of organizing events that cater to everyone's needs, and they extend their gratitude to all the participants for making the PICL cricket tournament a grand success.








ONE OF A KIND, WORLD-CLASS
VILLA PROJECT AT THE MOST EMERGING
LOCATION, KAPULUPPADA, VISAKHAPATNAM.
JUST 7 KMS FROM IT HUB
₹3.1 cr* onwards
Possession by April 2024
62 High-end villas
Villas ranging from 4,002 sq. ft. to 7,435 sq. ft.
11 Acres, 73% Green & open spaces
Tennis, Basket ball, Shuttle courts & Cricket pitch
32,000 sq. ft. clubhouse
Play areas & Outdoor fitness station
*T&C Apply
Scan the code to download our brochure
For more details contact
+91 96903 88888
Kapuluppada, Visakhapatnam
Contact@villaasam.com
Visit www.villaasam.com
VILLAASAM
BY
AUGMENTED REALTY

*Sreenivas Paruchuri*
*V. Chowdary Jampala*

## Remembering

# Nandamuri Taraka Ramarao - NTR


## On his Birth Centenary



Nandamuri Taraka Ramarao, popularly known as N.T.R, was born on 28th May in Nimmakooru, Krishna Dt. His mother initially wanted to name him after god 'Krishna', but at his uncle's spontaneous comment 'Taaraka Ramudu', he became Taraka Ramarao. Later he was adopted by his uncle Raamayya.

Though he was born into an agricultural family, his family put value on education and his father took him all the way to the school in the neighbouring village everyday, carrying him on his shoulders. (Many sources told us that he respected educated people throughout his life and it was a considerable factor in the selection of his later candidates for the assembly polls- Yes, yes there were some serious exceptions!- and in his selection of people for other posts. One of the things that he would often say about his controversial second wife during the conflicts in the year before his death was that 'aavida M.Phil chesaaru. baagaa chaduvukunnaaru', as if the degree itself validated her personal worth).

He was a good student performing well in school and college (he flunked his intermediate exams shortly after his marriage, but went on to earn a BA in economics from AC College, Guntur). Have you ever seen his hand-writing? Try to get hold of the Telugu film magazine- Vijayachitra's inagural edition or their 20th anniversary special! It is really beautiful. Apparently, he was a very good artist, and even won a prize in painting competitions at state level before his entry into films. He presented a portrait of Subhas Bose



to him when Bose visited Vijayawada. Reportedly it was him that drew the original sketches for his election symbols- cycle and later lion.

He had his schooling at Municipal High school, Vijayawada and S.R.R. College, Vijayawada before joining A.C. College, Guntur. One often quoted story is from his intermediate days at S.R.R. College, where Viswanaatha Satyanaaraayana was the head of the Telugu Department. He was asked to play a female role by Viswanatha, and with great reluctance he played that role, but refused to shave off his moustache, earning the nickname 'Meesaala Naagamma'. At AC College, he continued his activities in the Dramatic Club, where he was associated with Jaggayya, Mukkaamala and KVS Sarma.

He was still a 'raitu bidda' at his heart. He was known in his native village for his ability to tame the wayward bulls, and for his bandlapandelu. During his college days, his family went through a bad patch (his family lost all their wealth through a series of bad deals and loans) and young Ramarao tried several things to make a living. He supplied milk to the hotels and denizens of Viajya-wada, and ran a 'Kiraanaa Kottu' (Groceries Shop) and a press among other things. (Also, in his early days in Madras, there is an often told story about how the penniless Ramarao went without a meal for three days and did not let even his roommates know. One of the roommates was Yoganand who would go on to direct many films, including NTR's own. Somebody that was close to him told us that these experiences shaped his later behavior. He was very much against taking loans, and when he heard of people going without food, he would feel that pain. People say that this was partly behind that two rupees a kg rice scheme.).

He was recommended to L.V. Prasad in Vijayawada where he used to act in his own National Art Theatre productions, formed in his early college days (and on same lable: NAT he produced some of his early gems: *Jayasimha, Panduranga Mahaatmyam, Sitarama Kalyanam*.) in 1947.



His first film was *Manadesam* (released in 1949, after great production delays; originally started way back in 47/48) and played the role of a police inspector. Another often quoted incident from this film: In his very first scene, that of a 'lathi' charge, he swung into action, brandishing his 'laathi' and chasing the people, like a bull in a china shop. When LV Prasad angrily said that it was cinema and he was only supposed to pretend and act, the puzzled



NTR replied that "what is acting? Trying to be realistic?" and smiled helplessly.

He signed his first role as a 'hero' with B.A. Subba Rao and was offered Rs. 1116. He went off to Vijaya-wada and resigned the job as sub-registrar at Mangala-giri, at which he worked for only 3 weeks. Subbarao, who was an addict of 'Western' movies always liked the idea of a he-man playing the lead role in his films as those days there was a certain femininity with the men playing hero's roles. Later he recalled that "As he was approaching me zooming and zooming in, I told my assistant Tapi Chanakya that this is the man who shall be my hero!" And the film was *Palletoori Pilla*, a big hit, the first major film for the music director Adinarayanarao, a first joint starrer of ANR and NTR, who went on to act in 12-13 films together, many of them regarded as classics in Telugu film history.



Portraying realism was almost an obsession with NTR right from *Palletoori Pilla* (1950) where he did a bull-fight scene without a dupe and in that process broke his arm. Here one can give many examples- Another example is all the jewellary and ornaments shown in his mythologicals is out of pure (heavy) metal, as he was against wearing fake cardboard ones.

NTR was also well known for his excellent dialogue delivery and voice modulations. It is the result of year long, hard practice on the shores of Marina Beach in Madras. This deep and sonorous voice helped him later both in films and political life.

His other asset was his appearence. Tall and lean (we are talking about his early days), a sharp nose, a ready smile radiating from his eyes, and curly hair, he was easily the most handsome lead actor of that time.

His third film was (you will see a different order in filmography. There it was listed after date of release.) *Mayaarambha*, a folklore drama. It was around the time 'the father of Telugu Talkies' H.M.Reddi offered him a role in his film and made him run around his office. The next role as a hero followed in *Samsaaram* and *Shavukaaru* (*Shaavu-kaaru* was released much ahead of the other afore mentioned three films.), both under L.V. Prasad's direction, which turned the tables in his favour. When Vijaya studios

were plann-ing something big, to produce four films under four top directors: (*Patala-bhairavi*- K.V. Reddy, *Malleeswari*- B.N. Reddy, *Chandrahaaram*- Kamalaakara, *Pellichesi Choodu*- L.V. Prasad) he argued and convinced them to assign the lead role in all four films to him. His argument was "if I am not successful in the hands of such eminent directors, then there won't be any chance of my succeeding on this line. If I don't click in these films, I will give up my film career and go back to my village." Only after signing that exclusive contract, he went and brought his wife and son to Madras. He was paid Rs 500 a month plus 5,000 rupees for a movie during his first year of contract with Vijaya.


*Patalabhairavi*, an unprecedented hit, was the turning point in his career, which brought him the recognition as folklore mass hero. NTR excelled as the young, innocent, fearless 'Tota Ramudu', intent on winning the heroine against heavy odds. NTR now became a star.

NTR, once established as a successful actor, wanted to produce socially conscious films under his NAT banner, with his brother Trivikrama Rao as the producer. Their first film was *Picchi Pullayya*, followed by *Todu Dongalu*. His first two productions exposing the state of affairs in the society, produced with the ideals he followed, fared badly at box-office, but only won critical acclaims and some awards. His brother and co-producer Trivikramarao wanted to return to the native village after huge financial losses. NTR persuaded him to have a last try. After the failure of his non-commercial films, he decided to make commercial/mass films later, starting with the highly successful *Jayasimha* (1955).

The first godly role, with which he was associated throughout his later life, came in *Mayabazar* as Krishna. Prior to that, he made a brief appearance in the same role in Ghantasala's own production *Sontavooru* (1956), where, ironically, the audience did not like him at all. A Tamil film, *Sampoorna Ramayanam*, later dubbed in Telugu, was the first film in which he played Rama's role. The film that brought him instant fame for playing a godly role was *Sree Venkateswara Mahatyam*- made for 11 lakhs, the film made a crore in 1960- on twenty prints. He acted as Krishna in as many as 17 films out of 42 mythologicals (until 1985). He also literally became the 'face' of many historical characters like Krishnadevarayalu etc.

Two salient features of his own productions were the 'negative-roles' he





played, and the (re)introduction of new, forgotten people from the industry. Consider that M.S. RamaRao, a talented, excellent singer, had a standard song in all his films; Galipenchala Narasimharao, an old timer was brought back after 10 years and gave us a master piece: *Sitarama Kalyanam*; a new music director (Vijaya) Krishamurthy was given chance in *Gulebakavali Katha*; Ramachandra Chitalkar was brought in to provide music for his *Akbar Saleem Anaarkali*; introducing new faces on the screen etc. etc.

His positive interpretation of traditionally negative roles like 'DuryOdhana', 'Ravana' and 'Karna' won him critical acclaim. In 1961, NTR wrote an article in Andhra Patrika weekly- Naku Nachina Patra-Ravana (reprinted in 1994 in Rachana magazine, and 1995 TANA conference souvenir). That article gives good insight into NTR the man as well. Also, he was not shy to play the role of 'Bheeshma' (when many were against it! Chakrapani told him in his typical style, curtly, that he should not do that.); or as an old man and a ruffian in *Raju-Peda*. (About NTR's role in *Bheeshma*: The director BA Subbarao bragged to Chakrapaani, 'Makeup baagaa kudirindi - raamaaraavuni bheeshumdugaa evaroo gurtu pattaleru.' Chakrapaani's acid retort: 'evaroo gurtu pattani kaadiki aa vesham raamaaraavutOo veyincataneduk oo. nuvve veyaccugaa'.)

From the very first film of his, he evolved an acting style of his own. He rarely fumbled for words in front of the camera as he always knew his dialogues thouroughly.

Well, he is known as deeply religious and at times superstitious too! For e.g. prefering music director T.V. Raju.



NTR had remarkable success as a director too: *Sitarama Kalyanam* was the first film he directed, though he didn't put his name in the film credits. (Also, he chose to play Ravana and cast Haranath and Geetan-jali as Rama and seetha). Later, he directed *Srikrishna Pandaveeyam, Varakatnam, Dana Veera Soora Karna* etc.

His discipline was legendary. Until his death, he woke up very early, did his daily exercises, and was punctual for all his appointments. In his forties, he learned dance from the Kuchipudi dance maestro, Vempati Chinnasatyam, for his role as the dance teacher Brihannala in *Nartanasala*. In an industry notorious for alcoho-lism, he kept away from it. His unfailing courtesy to junior

stars was also a defining characteristic of him.

His first 290 films may have grossed a staggering Rs. 200+ crores. And in the first 22 years he only charged in thousands. His first film as a hero, *Palletoori Pilla* was a silver jubilee hit for which he was paid Rs. 1,116. He was paid Rs.7,500 for*Mayabazaar*.

During the latter days of his film career, he was still enormously popular though his acting and physical appearance changed. The earlier physical grace was gone and there were very few directors that could handle him. He became a carricature of himself. The downfall of standards in present days Telugu cinema is also partly attributed to him; he started a new trend of films with lots of racy lyrics and hip swinging dances with young heroines, starting in mid-70s with *Eduruleni Manishi*.

However, NTR's last film was his own production of *Srinatha Kavi Sarvabhowma*- with him, of course, playing the title role. Directed by Bapu, the film was an artistic feast, but a commercial disaster. The financial loss did not faze NTR. He reportedly told Bapu, "Dont worry baapu gaaroo, picture manam teeddaamanu_kunnatlu vaccindi. chaalaa santosham. Dabbulu raakapote raakapoyaayi."


As it must happen with everybody, he died at the age of 73. Telugu film fans will, however, remember him for a long time for his many wonderful films and protrayals. How can one forget the handsome young man standing on the stairs, singing 'EmananE chinnaari EmananE' in *Shavukaru*, the love-lorn sculptor in *Malleeswari*, the mischie-vous Krishna of *Mayabazar*, the doting brother in *Raktasambandham*, the Ravana of *Sitarama Kalyanam*, the Bheema of *Pandava Vanavasam*, the rebellious young man singing 'cEyetti jaikoTTu telugODaa' in *Palleturu*, the valiant warrior *Dana Veera Soora Karna*, the *Adavi Ramudu*, the Krishnadevaraayalu... or even the NTR cavorting a la Amithabh singing 'arerE, vEsukonnaa khaaraa kiLLee'.

He was one of a kind.



❖ ఐ. వెంకట్రావు





# తెలుగు పౌరుషానికి ప్రతీక

జనవరి 18, 1996. తెల్లవారుఝామున ఫోన్ మోగుతుంటే ఉలిక్కిపడి లేచాను. అవతల లైనులో ఆంధ్రజ్యోతిలో నా సహచరుడు వి. రాధాకృష్ణ. అప్పుడు సమయం అయిదు దాటిందేమో! ఆయన చెప్పిన వార్త విని నమ్మలేకపోయాను. నిజమేనా, అంటూ దిగ్గున లేచి కూర్చున్నాను. నిజమే, సి.ఎం. ఇంటిలో కూడా కనుక్కున్నాను. వాళ్లు కూడా ధృవీకరించారు అని ఆయన చెప్పారు. నమ్మశక్యం కాని నిజం. ఎన్.టి. రామారావు మరణించారు. అర్ధరాత్రి నిద్రలోనే ఆకస్మిక గుండెపోటుతో ఆఖరి శ్వాస విడిచారు. ఎవ్వరికీ చెప్పకుండా నిశ్శబ్దంగా, రాజసంగా తిరిగిరాని లోకాలకు తరలిపోయారు. మరణంలోనూ ఎంత ఠీవి!

మనసులో తెలియని ఏదో బాధ, వెలితి. ఏదో పోగొట్టుకున్న దిగులు. నేనే కాదు, ఆ వార్త తెలిసిన తెలుగునేల నాలుగుచెరగులా అదే స్థితి. వేలాది నిరుపేద కుటుంబాలలో అయితే ఆరోజు పొయ్యి వెలగలేదు.

తెలుగు ప్రేక్షకులను మూడున్నర దశాబ్దాల పాటు ఉర్రూతలూగించిన మహానటుడు, వెండితెర వేలుపు. మలిదశలో మరో 13 ఏళ్లపాటు రాజకీయాలకు కొత్త భాష్యం చెప్పి అధికార ధనస్వామ్య రాజకీయాలను ప్రజా రాజకీయాలుగా పల్లెబాట పట్టించిన మహానేత. రాష్ట్ర రాజకీయ గమనాన్ని అధికారంలో ఉండీ లేకుండా కూడా శాసించిన రారాజు. నిద్రాణంగా ఉన్న తెలుగుజాతి పౌరుషాన్ని తట్టి లేపిన అభినవ రామరాజు. అలాంటి మహావ్యక్తి ఇక లేడంటే ఎవరికయినా విషాదం కాక మరేమి కలుగుతుంది! ఎన్.టి.ఆర్.తో విభేదించేవారు సైతం ఆయన మహా నటుడు కాదనలేరు. ఆయనతో రాజకీయంగా సంఘర్షించేవారు సైతం తెలుగుజాతికి ఆయన తెచ్చిన ప్రపంచ స్థాయి గుర్తింపును, గౌరవాన్ని త్రోసి పుచ్చలేరు. అంతటి మహానటుడు, అంతటి మహాయోద్ధ మరి లేరంటే నమ్మడం ఎలా! గతం అంతా ఒక్కసారి కళ్లముందు కదిలింది.

అది నేను ఎన్.టి.ఆర్.ను ముఖాముఖి కలుసుకున్న రోజు! 1982 జనవరి 21. ఎన్.టి.ఆర్. రాజకీయ అరంగేట్రం చేసిన రోజు. తొలిసారిగా రాజధానిలో పత్రికా ప్రతినిధులతో గోష్టి! స్థలం ముషీరాబాదులోని రామకృష్ణా స్టూడియో! అప్పటికే ఎన్.టి.ఆర్. కొత్త

ప్రాంతీయ పార్టీ పెట్టనున్నారన్న వార్తలు, ఊహా గానాలు ముమ్మరంగా ప్రచారంలో ఉన్నాయి. అందువల్ల ఎన్.టి.ఆర్. ఏమి ప్రకటించనున్నారన్నదే అందరికీ కుతూహలం. సీనియర్ జర్న లిస్టులంతా తరలివచ్చారు. రామకృష్ణా స్టూడియో మినీ థియేటరు లో కుర్చీలు. పెద్ద కుమారుడు జయకృష్ణ పత్రికా ప్రతినిధులను ఆహ్వానించి ఆసీనులను చేశారు. అందరం ఎదురుచూస్తున్నాం.

ఇంతలో ఎన్.టి.ఆర్. ఆగమనం. మేడ పైనున్న గది నుంచి సమావేశ మందిరంలోకి వచ్చారు. ధవళ వస్త్రధారి. చేతిలో ఏవో కాగితాలు. రౌండ్‌గా ఏర్పాటు చేసిన కుర్చీలలో మధ్యలో ఎదురుగా ఆయన ఆసీనులయ్యారు. కాఫీ ఫలహారాలయ్యాక ఆయన చెప్పడం ప్రారంభించారు. తన ఆస్తిపాస్తులను కుటుంబానికి పంచి కుటుంబపెద్దగా తమ బాధ్యత తీర్చుకున్నామని, ఇక పూర్తికాలం ప్రజాజీవితానికే అంకితం చేయడానికి తమకు అవరోధాలు ఏవీ ఉండబోవని చెప్పారు. అయితే రాజకీయరంగ ప్రవేశం గురించి, కొత్త రాజకీయ పార్టీ ప్రారంభం గురించి ఆయన సూటిగా మాట్లాడలేదు.


ఆ సమయం వారం తిరగకుండానే వచ్చింది. తొలి పత్రికా సమావేశానికి వచ్చిన అపూర్వ స్పందనను గమనించిన ఎన్.టి.ఆర్. వారంరోజులలోనే మళ్లీ మద్రాసు నుంచి హైదరాబాదు వచ్చారు. నాదెండ్ల భాస్కరరావు ఇంటిలో సన్నాహక సమావేశం. ఆ తర్వాత న్యూ ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్‌లో కార్యకర్తల సమావేశం. వేలసంఖ్యలో జనం పోగవడంతో కార్య కర్తల సమావేశం అనుకున్నది కాస్తా బహిరంగసభగా మారింది. రామారావు ఎంతో ఉద్వేగంతో ప్రసం గించారు. ఈలలు, కేరింతలు. తాము కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్టు రామారావు ప్రకటించారు. ప్రజల హర్షామోదాలతో న్యూ ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్ ప్రాంగణం ప్రతిధ్వనించింది. అనతికాలంలోనే హైదరాబాదు నిజాం కాలేజి మైదానంలో, ఆ తర్వాత తిరుపతిలో, విశాఖపట్టణంలో వరుసగా తెలుగుదేశం రాజకీయ మహాసభలు జరిగాయి. ఈ రాజకీయ సభలకు ఎన్.టి.ఆర్. మహానాడు అని నామకరణం చేశారు. మే 28 ఎన్.టి.ఆర్. పుట్టినరోజు. ఆరోజున ఏటేటా మహానాడు జరుపుకోవడం ఆ తరువాత తెలుగుదేశం పార్టీకి ఆనవాయితీగా మారింది. ఎన్.టి.ఆర్. సభలకు ఎల్లెడలా జనం వెల్లువెత్తారు.

పార్టీ నిర్మాణంపైన ఆయన దృష్టి కేంద్రీక రించారు. ఇతర పార్టీల నుంచి ఎవరు వచ్చి తెలుగు దేశంలో చేరాలన్నా పదవులు వదులుకుని రావాలని ఎన్.టి.ఆర్. షరతు విధించారు. ఇది ఆయన ప్రతిష్టను పెంచింది. నైతిక విలువల పట్ల ఆయన అనురక్తిని అది చాటి చెప్పింది. నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో సహా కొందరు సీనియర్ కాంగ్రెసు నేతలు పదవులకు రాజీనామాలు చేసి వచ్చి తెలుగు దేశంలో చేరారు. చెల్లాచెదురై ఉన్న మాజీ సోషలిస్టులు, వామపక్షవాదులు, స్వతంత్ర పార్టీలో పనిచేసిన వారూ - కాంగ్రెస్ వ్యతిరేకులు అనేకులు తెలుగుదేశం గొడుగు కిందకు చేరారు. రాష్ట్రంలో ఒక విధమైన కొత్త సమీకరణ.

### చైతన్య రథం ఎక్కిన ఎన్.టి.ఆర్.

ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీ నిర్మాణంలో అధికంగా ఆధారపడింది నూతన నాయకత్వంపైన, యువ నాయకత్వంపైన. రాష్ట్రంలో కొత్త తరం రాజకీయాలకు, కొత్త తరహా రాజకీయాలకు తెర లేచింది. ఎన్.టి.ఆర్. పార్టీ ఏర్పాటు చేసేనాటికి రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు ఇక ఏడాది కూడ లేవు. ఒకవైపు పార్టీ నిర్మాణం కొనసాగిస్తూనే ఆయన జనంలోకి వెళ్లారు. మహానాడుల రూపంలో జనాన్ని తన దగ్గరకు రప్పించుకునే బదులు ఆయనే జనం దగ్గరకు వెళ్లే వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఈ విషయంలో కూడ ఆయనది పాత పద్ధతులకు భిన్నమే. జన సమీకరణలు లేవు. భారీ బహిరంగ సభలు లేవు. వేదికలు అంతకంటే లేవు. కనబడిన ప్రతి గ్రామం లోనూ దారిప్రక్క ఒక సభ. జూన్ నుంచి ప్రారంభించి అలలు అలలుగా ఆయన పర్యటనలు ప్రారం

భించారు. ఈ పర్యటనల కోసం ఆయన పాత చెవర్లెట్ వ్యాన్‌ను ఒకదానిని సిద్ధం చేసుకున్నారు. దానికి చైతన్యరథం అని పేరు పెట్టారు. చైతన్య రథంలోనే ఆయన పని, పడక అంతా. ఆయన వాహనం, ఆఫీసు, విశ్రాంతి గృహం అన్నీ ప్రచార రథమే. ఎన్.టి.ఆర్. పెట్టిన చైతన్యరథం వరవడిని, ఆ తర్వాత దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలూ అనుసరించాయి. రకరకాల పేర్లతో రథాలు బయలుదేరాయి.



మా తెలుగుతల్లికి మల్లెపూదండ - తెలుగు ప్రజలు మరిచిపోయిన ఆ పాట ఎన్.టి.ఆర్. స్పర్శతో తిరిగి జీవం పోసుకుని తెలుగునేల నాలుగు చెరగులా మార్మోగింది. ఈ పాట పొలిమేరల్లో వినపడితే చాలు, పరిసర గ్రామాల ప్రజలు పరుగు పరుగున రహదారులపైకి, కూడలులలోకి చేరుకునేవారు. ఎన్.టి.ఆర్. రూపాన్ని చూసి, ఆయన ప్రసంగాన్ని విని కేరింతలు కొట్టేవారు. ఆయన రాక కోసం గంటల తరబడి నిరీక్షణ. ఎన్నికల ప్రచార సమయంలో అయితే నిమిషాలు, గంటలు కాదు, పూటలు, రోజులే ఆలస్యం. అయినా జనం వేచి ఉండేవారు. ఎన్.టి.ఆర్. సైతం నిద్రాహారాలు లేకుండా పర్యటనలు చేసేవారు. చైతన్యరథంపైనే పద్మాసనం వేసుకుని కూర్చోవడం, రోడ్డు కిరువైపులా చేరిన ప్రజలకు అభివాదం, కూడలిలో చైతన్యరథంపై నుంచే ఉపన్యాసం - కుళ్లిపోయిన కాంగ్రెసు ఏ విధంగా ప్రజలను దోచుకు తింటున్నదో, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీధులలో ఏ విధంగా తాకట్టు పెట్టిందో వివరించడం ఎన్.టి.ఆర్. ఉపన్యాసాల లోని మొదటి భాగం. రెండవ భాగంలో- తెలుగుదేశం ఆవిర్భావం, కోట్లాది రూపాయల ఆదాయాన్ని వదులుకుని తెలుగు ప్రజల రుణం తీర్చుకోవడానికి నిర్ణయించుకుని తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేయడం, తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని కాపాడగలమని శపథం చేయడం, పేదవాడికి పట్టెడన్నం పెట్టడమే పరమావధిగా రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తామని ప్రకటించడం, కూడు, గుడ్డ, నీడ ఇవ్వలేని ప్రభుత్వం వ్యర్థమని విమర్శించడం వంటి అంశాలు ఉండేవి.

రెండు రూపాయలకే కిలో బియ్యం, మధ్యాహ్న భోజన పథకం వంటి ఎన్.టి.ఆర్. వాగ్దానాలకు లభిస్తున్న ప్రజాదరణను గమనించిన కాంగ్రెసు ముఖ్యమంత్రులు భవనం వెంకట్రామ్, ఆ తర్వాత కోట్ల విజయభాస్కరరెడ్డి ఈ పథకాలను హడావుడిగా ప్రవేశపెట్టడానికి ప్రయత్నించారు కాని అవి లాంఛన ప్రాయంగా మిగిలిపోయాయి. ఎన్.టి.ఆర్.ను చూసి భయపడి ప్రవేశపెట్టిన ఆపదమొక్కుల పథకాలుగా పరిహాసప్రాయమయ్యాయి. పెరుగుతున్న ప్రజాదరణతో నానాటికీ బలం పుంజుకుంటున్న ఎన్.టి.ఆర్. తాకిడిని తట్టుకోవడానికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తన సన్నిహితులతో సంప్రదించి, అసెంబ్లీ ఎన్నికలను రెండు నెలల ముందుకు జరిపారు. ఇంకా వ్యవధి ఇస్తే ఎన్.టి.ఆర్. బలం ఇంకా పెరుగుతుందని, ఎన్నికలు ముందుకు జరిపితే, ఎన్నికలకు సిద్ధం కావడానికి ఆయనకు సమయం చాలదని ఢిల్లీ నాయకులు అంచనా వేశారు. కాని ఆ అంచనాలు తప్పని, అప్పటికే ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చేశారని ఆ తర్వాత ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయి. ఎన్.టి.ఆర్. అదృష్టం - ఈ ఎన్నికలలో ఇతర ప్రతిపక్షాలతో ఎన్నికల అవగాహన కుదరకపోవడం! ప్రతిపక్షాలకు వందసీట్ల కోసం పట్టుబట్టిన వామపక్షాలు ఎంతకీ మెట్టు దిగక పోవడంతో ఎన్.టి.ఆర్. ఒంటరి పోటీకే సంసిద్ధ

మయ్యారు. అది తెలుగుదేశం నెత్తిన పాలుపోసినట్టయింది.

### చరిత్ర ఎరుగని విజయం

ఎన్నికలలో తెలుగుదేశం అఖండ విజయం సాధించింది. చరిత్ర ఎరుగని విజయం అది. పార్టీ పెట్టిన 9 నెలల స్వల్ప వ్యవధిలోనే అధికారాన్ని కైవసం చేసుకున్న ప్రజాస్వామిక విప్లవం. ఓటమి ఎరుగని కాంగ్రెసుకు ఆంధ్రప్రదేశ్‌లో ఘోర పరాజయం. కాంగ్రెసుతో పాటు ఇతర రాజకీయ పక్షాలూ అవాక్కయ్యాయి. ఎన్నికల ఫలితం యావత్ప్రపంచాన్నీ ఆకర్షించింది. అందుకు ప్రధాన కారణం ఎన్నికల ప్రచారం యావత్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ఎన్.టి.ఆర్.ల మధ్య నువ్వా నేనా అన్నట్టు సాగడమే! శ్రీమతి ఇందిరాగాంధీ రాష్ట్రం అంతటా హెలికాప్టర్‌లో విస్తృతంగా పర్యటించారు. అంతకంటే విస్తృతంగా చైతన్యరథంలో ఎన్.టి.ఆర్. పర్యటించారు. నింగిలో ఇందిరాగాంధీ, నేలపైన ఎన్.టి.ఆర్. ఎన్నికల ప్రచారం ఎంత తీవ్రస్థాయికి వెళ్లిందంటే, ప్రచారం చివరి రోజున ఇటు శ్రీమతి గాంధీ, అటు ఎన్.టి.ఆర్. ఒకే సమయంలో తిరుపతిలో తారసపడ్డారు. ఇద్దరివీ ఒకే సమయంలో సభలు. ఎన్.టి.ఆర్. పట్టణంలోకి వచ్చినట్టు తెలియగానే, శ్రీమతి గాంధీ సభలోని జనం ఎన్.టి.ఆర్. కోసం పరుగులు పెట్టారు. దీనిని ఆమె తీవ్ర అవమానంగా పరిగణించారు. కలత చెందారు. ఎందుకంటే, ఆంధ్రప్రదేశ్ ప్రజలు అప్పటివరకు కాంగ్రెసుకు, ఆమె కుటుంబానికి బ్రహ్మరథం పట్టారు.

ఎన్నికల సమయంలో ఏర్పడిన ఈ ఘర్షణ తదనంతరం సైతం కొనసాగింది. చిన్నాభిన్నంగా ఉన్న దేశంలోని కాంగ్రెసు ప్రత్యర్థి పక్షాలను కాంక్లేవ్‌ల పేరిట ఏకతాటిపైకి తేవడానికి ఎన్.టి.ఆర్. సంకల్పించడం పుండు మీద కారం చల్లిన చందం అయింది. అవకాశం కోసం చూస్తున్న ఆమెకు ఏడాదిన్నర తిరగకుండానే తెలుగుదేశంలో తలయెత్తిన సంక్షోభం అందివచ్చింది. అధికారంలోకి వచ్చారన్న మాటేకాని ఎన్.టి.ఆర్. పరిపాలన సజావుగా సాగలేదు. అనుభవం లేకపోవడం, పర్యవసానాలు ఆలోచించుకోకుండా మొరుపు నిర్ణయాలు తీసుకోవడం, ఉద్యోగుల పదవీ విరమణ వయసు 55కు తగ్గించడం వంటి కీలక నిర్ణయాలు ఆయన ప్రభుత్వం పట్ల ప్రజల ఆశలను సన్నగిల్లజేశాయి. ఆయన ప్రాభవం, పలుకుబడి క్రమంగా క్షీణించడం ప్రారంభమయింది. వీటికితోడు ఆయన ప్రభుత్వంలో కో పైలట్‌గా ఉన్న ఆర్థికమంత్రి నాదెండ్ల భాస్కరరావు వేరు కుంపటి. తెలుగుదేశంలో రెండు గ్రూపులు. గుండె శస్త్రచికిత్స కోసం ఎన్.టి.ఆర్. న్యూయార్క్ వెళ్లిన సమయానికి విభేదాలు ముదిరి ఆయన తిరిగి రాగానే భళ్లున బ్రద్దలయ్యాయి. ఇదే అదనుగా



గవర్నరు రామ్‌లాల్ రంగంలోకి దిగి ఎన్.టి.ఆర్. ప్రభుత్వాన్ని డిస్మిస్ చేసి నాదెండ్లను గద్దెనెక్కించారు. తనకే మెజారిటీ ఉందని నిరూపించుకునేందుకు ఎన్.టి.ఆర్. సాగించిన పోరాటంలో జాతీయ ప్రతిపక్షాలన్నీ ఆయనకు బాసటగా నిలిచాయి. నెల రోజుల పాటు సాగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ పోరాటంలో చివరకు ఎన్.టి.ఆర్.దే విజయం. ఆయన తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. ఈ పరిణామం ఎన్.టి.ఆర్.ను తిరిగి ప్రజా నాయకుడిగా

నిలబెట్టింది. తెలుగుదేశంలో నూతన నాయకత్వం బలపడింది. కాంగ్రెసు నుంచి వచ్చిన ఎన్.టి.ఆర్. చిన్న అల్లుడు నారా చంద్రబాబు నాయుడి ప్రాబల్యం పెరిగింది.

ఇంతలోనే అక్టోబరు 31న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హత్యకు గురయ్యారు. దేశం అంతా అట్టుడికిపోయింది. రాజీవ్‌గాంధీ ప్రధాని అయ్యారు. శ్రీమతి గాంధీ అంత్యక్రియలు ముగియగానే రాజీవ్ గాంధీ లోక్‌సభకు ఆకస్మిక మధ్యంతర ఎన్నికలు ప్రకటించారు. దేశమంతటా ఇందిర సానుభూతి పవనాలు. కాంగ్రెసుకు ఘన విజయం. ఆంధ్రలో మాత్రం ఫలితాలు భిన్నం. కాంగ్రెసుకు కేవలం అయిదు స్థానాలు మాత్రమే గెలుచుకోగా కాసు బ్రహ్మానందరెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి, పి. శివశంకర్ వంటి హేమా హేమీలంతా ఓడిపోయారు. ఆ ఊపుతో అసెంబ్లీని రద్దుచేసి ఆకస్మిక మధ్యంతర ఎన్నికలకు ఎన్.టి.ఆర్. సిఫారసు చేశారు. ఊహించి నట్టుగానే ఎన్.టి.ఆర్. అఖండ విజయం. మళ్లీ 200కి పైగా సీట్లు.

### మొదలైన పరిపాలనా సంస్కరణలు

సమస్యలు, సంక్షోభాల నుంచి బయటపడి తిరిగి ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన ఎన్.టి.ఆర్. పరిపాలనా సంస్కరణలు చేపట్టారు. తాలూకాల స్థానంలో మండలాల వ్యవస్థను ప్రవేశపెట్టారు. పంచాయితీ సమితుల స్థానంలో మండల ప్రజా పరిషత్‌లను ఏర్పాటుచేశారు. అధికార వికేంద్రీకరణ. అదే ఊపులో మునసబులు, కరణాల వ్యవస్థను రద్దు చేశారు. ఇది రాజకీయంగా వివాదాస్పదమయింది. భూమి శిస్తు రద్దు చేశారు. పేదలకయితే అనేక కార్యక్రమాలు. ముఖ్యంగా రెండు రూపాయలకే కిలో బియ్యం. ఇది వేలాది పేద కుటుంబాలకు వరం అయింది. తొలిసారిగా వారు వరి అన్నం తినగలగడమే కాదు, కూలీనాలీ డబ్బులలో నాలుగు రాళ్లు వెనకేసుకునే పరిస్థితి కూడ కొంతవరకు ఏర్పడింది.

నిరాఘాటంగా సాగుతున్న అయిదేళ్ల పరిపాలనలో కొన్ని ఒడిదుడుకులు తప్పలేదు. ఎన్.టి.ఆర్.పై ఏకంగా 197 అవినీతి ఆరోపణలతో కాంగ్రెసు నాయకులు హైకోర్టులో పిటిషన్ వేశారు. ఏడు ఆరోపణలలో ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నట్లు కోర్టు అభిప్రాయపడడంతో ఎన్.టి.ఆర్.కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాజీనామా చేయాలన్న కాంగ్రెసు ఒత్తిడి నుంచి బయటపడడానికి ఆయన భారీగా జనసమీకరణ చేసి బలప్రదర్శనకు దిగవలసి వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు 58 రోజులు సమ్మె చేశారు. ఎన్.టి.ఆర్. గట్టిగా నిలబడి సమ్మెను విచ్ఛిన్నం చేశారు. అది ఆయన పట్ల ఉద్యోగులలో వ్యతిరేకతను పెంచింది.

జాతీయ రాజకీయాలలో ప్రతిపక్షాలను ఏకం చేయడానికి ఎన్.టి.ఆర్. కృషి ప్రధాని రాజీవ్‌తో ఘర్షణకు దారితీసింది. బోఫోర్స్ కుంభకోణం నేపథ్యంలో కాంగ్రెసు నుంచి బయటకు వచ్చిన విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ నేతృత్వంలో నేషనల్ ఫ్రంట్! ఎన్.టి.ఆర్. దానికి మూలవిరాట్టు, ఛైర్మన్.

1988 ఎన్.టి.ఆర్.కు కష్టకాలం. అసలే చికాకులతో ఉన్న రామారావుకు 1988-89 వార్షిక బడ్జెట్ విశేషాలు కొన్ని పత్రికలలో రావడం చిర్రెత్తించింది. దీనికి మంత్రులే కారణమన్న కోపంతో ఆయన మొత్తం 31 మంది మంత్రులనూ ఏకమొత్తంగా డిస్మిస్ చేసేశారు. దీనితో పార్టీలో గగ్గోలు. చంద్రబాబు తదితరులు ఎంతగా బ్రతిమాలినా పాతవారినెవరినీ తిరిగి తీసుకోనని ఎన్.టి.ఆర్. భీష్మించుకున్నారు. ఒకరిద్దరికి మినహాయింపుతో కొత్త ముఖాలతో మంత్రివర్గం. మాజీలు కొందరి చూపు కాంగ్రెసు వైపు మళ్లింది. తగ్గిపోతున్న తన జనాకర్షక శక్తిని తిరిగి నిలబెట్టుకోవాలన్న వ్యూహమో లేక ఆయనలోని కళాకారుడు తిరిగి నిద్రలేవడమో కాని మొత్తానికి ముఖ్యమంత్రిగా ఉంటూనే ఆయన బ్రహ్మర్షి విశ్వామిత్ర చిత్ర నిర్మాణం చేపట్టారు. ఆదిలో ఇది జనానికి సరదాగానే అనిపించినా క్రమంగా విముఖత

పెరిగింది. ముఖ్యమంత్రిగా చూసిన కళ్లతో ఎన్.టి.ఆర్.ను సినీ నటుడిగా చూడలేకపోయారు. ఈ దశలో ఎన్నికలు. లోక్‌సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలను కూడ ఎన్.టి.ఆర్. ముందుకు జరిపారు. ఎన్.టి.ఆర్. ఊహించని ఫలితం. దేశంలో పెక్కుచోట్ల కాంగ్రెసు ఓడిపోయింది, ఆంధ్ర రాష్ట్రంలో గెలిచింది. ఎన్.టి.ఆర్. గెలిచింది కేవలం రెండు లోక్‌సభ స్థానాలు, 71 శాసనసభ స్థానాలు మాత్రమే. తొలి ఎన్నికల పరాజయం.

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నేషనల్ ఫ్రంట్‌కు ఆయన ఛైర్మన్. కాని ఆయన మాట ఢిల్లీలో పెద్దగా చెల్లుబడి కాలేదు. పి. ఉపేంద్ర కేంద్ర మంత్రి. మారిన పరిస్థితులలో ఎన్.టి.ఆర్.లో నిర్వేదం! అప్పటికి కొన్నేళ్ల క్రితమే అర్ధాంగి బసవతారకం క్యాన్సర్‌తో మరణించడంతో ఒంటరితనం. శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు. అయినా చేతి నిండా పనిలేదు. తెల్లవారుఝామున అయిదింటికి నిద్రలేస్తే రాత్రి 9 గంటల వరకు ఎప్పుడూ ఏదో ఒక పని. జీవిత మంతా అలాగే సాగింది. మరి ఇప్పుడు ఎన్.టి.ఆర్.కు పనిలేదు. అసెంబ్లీకి ఉదయమే వెళ్లేవారు. కాని కాంగ్రెసు నేతల అవహేళనలు, అవహాస్యాలు. కాంగ్రెసు ప్రభుత్వం వేధింపులకు, రాజీవ్ హత్య సమయంలో ఆస్తుల విధ్వంసానికి నిరసనగా ఆయన టాంక్ బండ్‌పై నిరాహార దీక్ష చేపట్టారు. జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. అసెంబ్లీలో ఒకసారి మిగతా తెలుగు దేశం సభ్యులతో పాటు ఎన్.టి.ఆర్.ను కూడా సభ నుంచి సస్పెండ్ చేశారు. దీనికి ఆగ్రహించిన ఎన్.టి.ఆర్. ముఖ్యమంత్రిగా తప్ప సభలో మళ్లీ అడుగుపెట్టనని భీషణ ప్రతిజ్ఞ చేసి నిష్క్రమించారు. అన్న మాటను నిల బెట్టుకుని ఆయన 1994 ఎన్నికలలో అసాధారణ విజయంతో ముఖ్యమంత్రిగానే తిరిగి సభలో అడుగు పెట్టారు. కాని ఆయన జీవితంలో అనుకోని సంఘటనలు కొన్ని ఈమధ్య కాలంలో జరిగి, ఆయన చరమ జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. వాటిలో ముఖ్యమయింది లక్ష్మీపార్వతి ఆయన జీవితంలోకి ప్రవేశించడం!

### లక్ష్మీపార్వతితో సాన్నిహిత్యం

శ్రీమతి లక్ష్మీపార్వతి స్వగ్రామం గుంటూరు జిల్లా పచ్చల తాడిపర్రు. ఆమె నరసరావుపేట కాలేజీలో తెలుగు లెక్చరర్‌గా పనిచేసేవారు. భర్త వీరగంధం వెంకట సుబ్బారావు హరికథా విద్వాంసుడు. భర్తతో కలిసి ఆమె హరి కథాగానాలకు వెడుతుండేవారు. భార్యాభర్తలిరువురికీ ఎన్.టి.ఆర్. అంటే వల్లమాలిన అభిమానం. అందువల్ల ఆయనను తరచూ వచ్చి కలిసేవారు. ఆమె ఎన్.టి.ఆర్. జీవితకథ రాయాలని సంకల్పించారు. ఎన్.టి.ఆర్. అందుకు సమ్మతించారు. అలా ఆమెకు ఎన్.టి.ఆర్.తో ఏకాంతం దొరికింది. అది క్రమేపీ సాన్నిహిత్యంగా మారింది.



క్రమంగా విషయం అర్థమయిన కుటుంబ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆమెను ఎన్.టి.ఆర్. జీవితంలో నుంచి పంపి వేయడానికి శతధా ప్రయత్నించారు. ఎన్.టి.ఆర్. వినలేదు. ఈలోగా ఆయన అకస్మాత్తుగా పక్షవాతానికి లోనయ్యారు. ఆ సమయంలో సరసనే ఉన్న లక్ష్మీపార్వతి వెంటనే ఆయనను నిమ్స్‌కు తరలించారు. ఈ విషయం ఆలస్యంగా కుటుంబసభ్యులకు తెలిసింది. ఆసుపత్రికి వచ్చి గొడవ చేశారు. తమకు ఎందుకు తెలియజేయలేదని ఆమెను నిలదీశారు. చేయి కూడా చేసుకున్నారు. ఆసుపత్రి నుంచి పంపివేశారు. ఎన్.టి.ఆర్. అలిగారు. అన్న పానీయాలు వదిలివేశారు. దానితో కుటుంబసభ్యులు దిగిరాక తప్పలేదు. ఆమె నిరంతరం సేవలు చేశారు. ఆయన పూర్తిగా స్వస్థులయ్యారు. ఆసుపత్రి నుంచి ఆయనతో పాటు బంజారాహిల్స్ రోడ్డు నంబరు పదిలోని గృహానికి వెళ్లారు. ఆమెను వివాహం చేసుకోవడానికే ఆయన నిర్ణయించుకున్నారు. అందుకు ముహూర్తం *మేజర్ చంద్రకాంత్* సినిమా శతదినోత్సవ సభ, తిరుపతిలో! మోహన్‌బాబు నిర్మించిన ఈ సినిమా పెద్ద హిట్టయ్యింది. తిరుపతిలో ప్రజల సమక్షంలో జరిగిన విజయోత్సవ వేదికనే ఎన్.టి.ఆర్. కళ్యాణ వేదికగా చేసుకున్నారు. కాని అంతా రహస్యం. లక్ష్మీపార్వతి వేదిక ఎక్కేవరకు, ఎన్.టి.ఆర్. ఉపన్యాసం చేస్తూ, మధ్యలో వివాహ ప్రకటన చేసేవరకు చాలా మందికి తెలియదు.

ఇక మిగిలింది రాజకీయం. ఆమె రాకను ప్రజలు జీర్ణించుకోలేరేమో, ఎన్నికలలో తెలుగుదేశానికి ఎదురుదెబ్బ తగులుతుందేమో అని పలువురు భయపడ్డారు. ఆమెను ఎన్నికల ప్రచారానికి వెళ్లకుండా అడ్డుకోవడానికి చంద్రబాబు శతధా ప్రయత్నించారు. కాని సాధ్యపడలేదు. ఎన్నికల ప్రచారానికి ఆమెను చైతన్యరథంలో తన వెంట తీసుకువెళ్లడమే కాదు, ఆమెచేత ఉపన్యాసాలు కూడా చేయించారు ఎన్.టి.ఆర్. ఆమెకు కూడ హరికథలు అలవాటే కాబట్టి సభ పిరికితనం లేదు. కాకపోతే పూర్తిగా రాజకీయాలు కాకుండా ఎన్.టి.ఆర్.తో తన అనుబంధాన్ని వివరించి, ఆయనకు అఖండ విజయం చేకూర్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేసేవారు. చైతన్యరథంపై ఎన్.టి.ఆర్. దంపతులను చూసి జనం కేరింతలు కొట్టారే తప్ప నిరసనలు ప్రకటించలేదు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంత అఖండ విజయం. కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా సైతం దక్కలేదు. ఎన్నికల విజయంలో లక్ష్మీపార్వతి నిర్వహించిన పాత్రకు ఎన్.టి.ఆర్. ప్రశంసలు. చంద్రబాబునాయుడు తొలిసారిగా క్యాబినెట్‌లో ఆర్థిక, రెవెన్యూ శాఖల మంత్రిగా చేరారు. క్యాబినెట్ నిర్మాణంలో లక్ష్మీపార్వతి మాట చెల్లుబాటు అయింది.

లక్ష్మీపార్వతితో వివాహం, తిరిగి ముఖ్యమంత్రి పదవిని అధిష్టించడంతో ఎన్.టి.ఆర్. జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమయింది. కాని అది ఎంతో కాలం సజావుగా సాగలేదు. అధికారం రావడంతో తెలుగుదేశంలో రెండు గ్రూపులు తిరిగి పుంజుకున్నాయి. చంద్రబాబు అనుకూల, వ్యతిరేక వర్గాలు. రాజకీయాలలో, దైనందిన పాలనలో లక్ష్మీపార్వతి ప్రముఖ వ్యక్తి అయ్యారు. తెలుగుదేశం కల్లోల కడలిగా మారింది. పత్రికల నిండా ఇవే వార్తలు. లక్ష్మీపార్వతి జోక్యాన్ని, ఆధిపత్యాన్ని ఎట్టి పరిస్థితులలోనూ సహించేది లేదని, అంగీకరించేది లేదని తెగేసి చెప్పిన చంద్రబాబుకు అండగా ఒకవైపు సీనియర్ నేతలు, కుటుంబ సభ్యులు- ముఖ్యంగా హరికృష్ణ, దగ్గుబాటి. మరోవైపు ఎట్టి పరిస్థితులలోనూ తనను నమ్మి వచ్చిన ఆడమనిషి చేయి విడిచేది లేదని, అంగీకరించేది లేదని, ఆమె తన భార్య కాబట్టి, ఆమె కోసం కుటుంబాన్నయినా వదులుకుంటానని ఎన్.టి.ఆర్. ప్రకటించటంతో రాజీలేని పోరు సాగింది. కుటుంబ కలహం, రాజకీయ కలహం- రెండూ కలగలిసి చివరకు తెలుగుదేశంలో చీలికకు, ఎన్.టి.ఆర్. పదవీచ్యుతికి దారి తీశాయి. ఈ పరిణామం యావత్తు ఆంధ్రదేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతిలో ముంచివేసింది. ఈసారి సంక్షోభం కూడా ఆగస్టు

మాసంలోనే! 1984 ఆగస్టులో వలె ఎన్.టి.ఆర్. వెంటనే జనంలోకి వెళ్లారు. సుడిగాలి పర్యటనలు చేశారు. కాని జనం నుంచి ఆశించిన స్పందన రాలేదు. ఆయన పట్ల సానుభూతి, అభిమానాలకు కొదవ లేకపోయినా అవేవీ ఆగ్రహజ్వాలలుగా మార లేదు. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకుండానే అధికారం కోల్పోయిన దుస్థితి, దీనావస్థ. ఎన్.టి.ఆర్. కుటుంబసభ్యులపై ధ్వజమెత్తారు. ద్రోహులని, వెన్నుపోటు పొడిచారని నిందించారు.

### *సింహగర్జన*

ఎన్.టి.ఆర్.ది రాజీపడి ఊరుకునే తత్వం కాదు. ఓటమిని అంగీకరించే అలవాటు అసలే లేదు. చంద్ర బాబు పైన, ఆయన అనుయాయులపైన, అదే సమయంలో తన పతనానికి కారణమయిన కుటుంబసభ్యుల పైన ఆయన తీవ్రంగా ధ్వజ మెత్తారు. చంద్రబాబు ప్రభుత్వంపై రోజూ దాడి! జామాతా దశమగ్రహం అనే పేరుతో చంద్రబాబుపై ఒక క్యాసెట్టును కూడ తయారుచేసి విడుదల చేశారు. విద్రోహుల పని పడతానని శపథం చేసి అందుకు నాందిగా విజయవాడలో ఫిబ్రవరిలో సింహగర్జన సభను ఏర్పాటు చేశారు. "దెబ్బతిన్న సింహం ఏమి చేస్తుంది? ప్రత్యర్థులపై తిరగబడు తుంది. అందుకే తమ విజయవాడ సభకు సింహ గర్జన అని పేరు పెట్టాం," అని ఎన్.టి.ఆర్. వివరణ ఇచ్చారు. 1996లో రానున్న లోక్‌సభ ఎన్నికలలో చంద్రబాబు సంగతి తేల్చాలని ఆయన పూనిక.

### *మహాభినిష్క్రమణం*

ఫిబ్రవరి సభ ఏర్పాట్లలో తలమునకలై ఉండ గానే- ఆయన ఎవరూ అనుకోని విధంగా 1996 జనవరి 18 అర్ధరాత్రి ఆకస్మికంగా మృత్యువు ఒడిలో చేరిపోయారు. మరణంలోనూ వివాదమే - కుటుంబ తగాదాలే. కాని జనసామాన్యం రోదించింది. జీవిత మంతా పోరాటంగా గడిపిన ఆ మహాయోధుడు చివరకు పోరుబాటలోనే మరణించారు. నిమ్మ కూరులో ప్రారంభమైన ఆయన జీవితయాత్ర అనేక మలుపులు తిరిగి విజయవాడ, మద్రాసుల మీదుగా హైదరాబాదుకు చేరి హిమాలయాల ఎత్తుకు పెరిగి, చివరకు 72వ ఏట అకస్మాత్తుగా చివరి మలుపు తిరిగింది.

ఆయనను జీవితమంతా ఆదరించి, ఆరాధించిన అశేష జనసందోహం అమర్ రహే అని దిక్కులు పిక్క టిల్లేలా నినదిస్తుండగా హుసేన్‌సాగర్ తీరాన ఆయన భౌతికదేహం అనంతవాయువులలో కలిసి పోయింది.

ఎన్.టి.ఆర్. మరణించి ఈ జనవరికి పదేళ్లు. ఈ పదేళ్లలో అనేకమైన మార్పులు. తొమ్మిదేళ్లు- తెలుగు





దేశం నిరాఘాటంగా పరిపాలన సాగించింది. 2004 లో తెలుగుదేశం పాలన ముగిసి కాంగ్రెసు తిరిగి అధికారంలోకి వచ్చింది. రాజకీయాలు ఎప్పుడు ఎలా తలకిందులవుతాయో ఎవరు చెప్పజాలరు. ఎన్.టి.ఆర్. సైతం తన సినీ, రాజకీయ జీవితాలలో అనేకమైన ఒడిదుడుకులు చూశారు. కాని ఆయన మడమ తిప్పని యోధుడు. కఠోర దీక్షతో, అంకిత భావంతో వాటినన్నటినీ అధిగమించి ఆయన విజయతీరాలకు చేరుకున్నారు. ఆయన లేకపోయినా ఆయన ప్రపంచానికి చాటిచెప్పిన తెలుగు పౌరుషం సజీవంగా ఉంది. ఆయన నేర్పిన సంకీర్ణ రాజకీయ ధర్మం నేటి దేశ రాజకీయాలకు వేదంగా మారి అందరికీ అనుసరణీయమయింది. డబ్బు లేని ఎన్నికల రాజకీయం అంటే ఏమిటో లోకానికి చాటి చెప్పిన ప్రజా నాయకుడు ఆయన. జనాన్నే కాని ఆయన ధనాన్ని ఎన్నికలలో ఎప్పుడూ నమ్ముకోలేదు. రాజకీయాలలో డబ్బుకు విలువలేదని నిరూపించారు.

నందమూరి తారక రామారావు 72 ఏళ్ల జీవితం అనేక సంచలనాల సమాహారం. జయాపజయాలు, ఆరోహణావరోహణలు అనేకం. సినీజీవితంలో ఆయన అధిరోహించని శిఖరంలేదు. ఆయన కేవలం ఆడిపాడే నటుడు మాత్రమే కాదు. రాముడిగా, కృష్ణుడిగా ఆరాధనలను అందుకున్న 'పురాణ పురుషుడు.' రావణ, భీష్మ, కర్ణ, సుయోధనాది పాత్రలకు కథానాయక గౌరవాన్ని తెచ్చిన ఘనత ఆయనది.

రాజకీయ నాయకుడిగా ఆయన జీవితంలోని మలిదశ ప్రపంచ చరిత్రలోనే ప్రత్యేక అధ్యాయం. ప్రజా రాజకీయాలకే పట్టం కట్టిన సువర్ణ ఘట్టం. వ్యక్తిగా ఆయన అనేక గుణగణాల, వైరుధ్యాల సమ్మేళనం. లక్షణాలు కాని, అవలక్షణాలు కానీ, అన్నీ ఆయన జీవితాన్ని తేజోమయం చేసినవే! అపజయ భారంతో అంతిమశ్వాస విడిచిన ఆఖరు క్షణంలో సయితం ఆయన రాజఠీవి అణు మాత్రం తగ్గలేదు. ప్రజలతోనే జీవించారు, ప్రజల మధ్యనే నిష్క్రమించారు.

ఆయన ఎల్లప్పుడూ ప్రజా నాయకుడే! తెలుగు వల్లభుడే! ఆయన సమాజాన్ని ప్రేమించారు, ప్రేమను పొందారు. సమాజాన్ని శ్వాసించారు, శాసించారు. అనేకసార్లు ఎదిరించారు, పోరాడారు. పోరాడుతూనే కన్నుమూశారు.

కళాకారుడిగా ఆయన చిరంజీవి. ప్రజా నాయకుడిగా సమరజీవి, అమరజీవి.

*తెలుగునాడి మాసపత్రిక*
*జనవరి 2006*

FIA HOME FOODS™®

we love food



It all started with the passion for food and a simple idea. Within each individual home is a unique tradition and way of cooking, using age-old ingredients and recipes passed down to generations with love and care. We gathered a team of inspirational women to share and create their own recipes to bring back those nostalgic flavours to you.



*Our idea is to deliver this love and care to your homes, in the form of our mouth-watering and remarkably fresh range of sweets, savouries and pickles. Just one taste will take you back to your sweet childhood memories and that's our guarantee!*





Foodies In Andhra

#Luv Fia

TO ORDER FROM OUR EXQUISITE HANDMADE RANGE OF FOOD VARITIES
PLEASE VISIT OUR WEBSITE

www.fiahomefoods.com




❖ సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి

### తెలుగు కథకు పెద్దదిక్కు

# కేతు విశ్వనాథ రెడ్డి

కేతు విశ్వనాథ రెడ్డిగారు భౌతికంగా మన నుంచి దూర మయ్యారు. ఒక ఆకు రాలినట్టు తన స్థానానికి సంబంధించిన స్పష్టమైన గుర్తును వదిలిపెడుతూ చప్పుడు చేయకుండా ప్రశాంతంగా వెళ్లిపోయాడు. ఎన్నో చిగురుటాకులకు మార్గదర్శకంగా నిలిచినవాడు, ఒక సంక్లిష్టమైన ప్రాంతీయతను సాహిత్యం చేసినవాడు నిశ్శబ్దంగా నిష్క్రమించాడు. కరువులు తాండవించే నేలల మీదుగా, కక్షల సుడిగాలులు చెలరేగే గ్రామాల వీధుల మీదుగా పయనించి కథావస్తువుల్ని ఏరుకొన్నవాడు చెప్పాపెట్టకుండా దాటుకొన్నాడు. అపోహలకు, అపార్థాలకు గురై, దగాపడిన ఈ సీమనేల మట్టి గుండెల చప్పుళ్లను నిజాయితీగా వినిపించినవాడు, ఎవరూ పట్టించుకోని దృశ్యాల్ని కూడేసుకొని, ఎవరూ వినేందుకు ఇష్టపడని మూలుగుల్ని గొంతుకలో మోసుకొని కథలుగా చెప్పినవాడు వెనుదిరిగి చూడకుండా కనుమరుగయ్యాడు.

ఏమి మనిషని ఆయన- ఎండిన కొమ్మల్ని తాళ్లుగా పేనినవాడు, పొడి మట్టితో పూలను చేసినవాడు. నెత్తురూ కన్నీళ్లను కలిపి వాక్యాల్ని చేసినవాడు, ఆకలీ ఆవేశాల్ని కలిపి సంఘటనలు కూర్చినవాడు. కాసిన్ని నవ్వులు మరి కొన్ని ఏడుపులు ఇంకొన్ని ఆవేశాలు చాలేన్ని చెమట చుక్కలు కలిపి కథలను వండినవాడు. మన చుట్టూ ఉండే మనుషుల్నే పాత్రలుగా మార్చి మన గుండెల్లో ప్రతిష్ఠించి వెళ్లినవాడు.

కథలంటే అవేవో బ్రహ్మ పదార్థాలనుకునేవాళ్లం. చిన్నచిన్న వ్యవసాయ కష్టాలు, కొట్లాటలు, రోజూ చూసే పార్టీల గొడవలు కథలుగా రాసి చూపించాడు. ఆయన కథలు చదివిన తర్వాత ఎవరికైనా సరే తమ చుట్టూ వున్న పరిసరాలని కథలుగా మలచుకొనే రహస్యం ఏదో తెలిసిపోతుంది. సింగమనేని, కే.సభా, పి.రామకృష్ణ, మధురాంతకం రాజారాం, పులికంటి, వైసివిలాంటి వాళ్లతో కలిసి సీమ ప్రాంతాన్నంతా కథా సాహిత్యంగా మార్చివేశాడు.

మా తరంవాళ్లకు కేతు విశ్వనాథ రెడ్డిగారు సాహిత్య గురువు. మా దారిదీపం. ఆత్మీయ నేస్తం. తప్పుదారుల నడవకుండా హెచ్చరించే చూపుడువేలు. అక్షరాలను ఆలంబనగా చేసుకుని పయనించిన కథక ఋషి. సాహిత్య విమర్శకుడు. వివిధ కథాసంకలనాల, పత్రికల సంపాదకుడు. పాఠ్యపుస్తకాల ప్రణాళికా కర్త. ఉపన్యాసకుడు. ఆయన మరణం సాహిత్యలోకానికి తీరని లోటు. రాయలసీమ ఆధునిక సాహిత్య వట వృక్షాలు ఇద్దరు- సింగమనేని నారాయణగారు రెండేళ్ల క్రితం, కేతు విశ్వనాథరెడ్డిగారు ఇప్పుడు రాలిపోవడం సాహిత్యలోకం చేసుకున్న దురదృష్టం.

నాకు చెరోవైపు నిల్చొని వీపు తట్టి ప్రోత్సాహించిన వారు ఇద్దరూ. నా కథల సంపుటాలకు ఒకరు ముందుమాట రాస్తే మరొకరు వెనక అట్ట మీద రాసి నాపట్ల తమ ఆప్యాయతను చాటుకొన్నారు. ఇద్దరితో

కలిసి లెక్కలేనన్ని సభలు, సమావేశాల్లో పాల్గొన్నాను. ఎన్నో రాత్రిళ్లు సాహిత్య చర్చల్లో కూచున్నాను.


రాయలసీమ పల్లెమట్టి పొత్తిళ్లలో కళ్లు తెరిచిన వాడు. ఆ మట్టి వేదనల్ని అక్షరాలకెత్తి భవిష్యత్తరానికి కథల పాతర్లు నింపినవాడు. అచ్చమైన కడప మాండలికాల్ని సాహిత్యపు గాదెలకు పోసినవాడు. కర్కశమైన పల్లె జీవితాల్లోని ఎగుడుదిగుడుల్ని పుస్తకాల గరిసెలకు ఎత్తినవాడు. అంతటి నిపుణుడైన సాహిత్య కృషీవలుడు ఇకపై కడపలో కనిపించడనే విషయం భరించరానిదిగా ఉంది.

ఆయన గొప్ప సాహిత్యకారుడైనా, ఉపన్యాసకుడైనా నాకెప్పుడూ పల్లె జీవితాల్ని గొంతెత్తి పాడే జానపద కళాకారుడిలాగే కనిపించేవాడు.

గ్రామ నామాల గుట్టు బైటబెట్టిన అరుదైన పరిశోధకుడైనా, విద్యార్థుల తల వెలిగేలా పాఠ్యపుస్తకాల్ని నిర్మాణం చేసిన భాషా శాస్త్రవేత్త అయినా నాకెప్పుడూ ఒక మాండలిక పదాల కుప్పలా కనిపించేవాడు. సంకోచపడని అదే యాస, అదే పలుకుబడి.

రాయలసీమ జీవితాల్ని ఇన్ని కోణాల్లో ఒడిసిపట్టి కథలుగా మలిచిన సాహిత్యకారుడు మరొకడు లేడనటం అతిశయోక్తి కాదు. సీమ జీవితం చాలా సంక్లిష్టమైంది. మూడు నాలుగేళ్లు వరసగా కరువులు వాలి, తినడానికి తిండి, తాగడానికి నీళ్లు దొరక్క వరిటించి వరిటించి మొద్దు చింతమానుల్లాగా మొదళ్లలో పానాలు నిలుపుకొని, ఒక్క వాన కురిస్తే చాలు ఒళ్లంతా చివురులు తొడిగి బతికిపోవడం వాళ్లకే తెలుసు. అంతటి కరువుల్లో కూడా ఆధిపత్యం కోసం మీసాలు మెలేసి గుంపును వెంటేసుకొని ఒకరినొకరు నరుక్కోవడం కూడా వాళ్లకే తెలుసు. బాటసారులు రాత్రిళ్లు అరుగుల మీద కనిపిస్తే, గంప చేతబట్టుకుని ఇల్లిల్లూ తిరిగి అన్నం ముద్దలు సేకరించి వాళ్ల ఆకలి తీర్చటం, మాట పట్టింపు వస్తే కసి పెంచుకొని జీవితాంతం పగలు ప్రతీకారాలతో రగిలిపోవటం వాళ్లకే తెలుసు. ఇంతటి సంక్లిష్టమైన జీవితాల్ని ప్రాంతీయ అవగాహనతో అర్థం చేసుకొని కథల్లోకి తీసుకురావడం అంత సులభమైన విషయమేమీ కాదు. వాళ్ల ప్రవర్తనే కథయితే అదొక గొప్ప వైఫల్యం. దాని వెనక ఆర్థిక, సామాజిక, రాజకీయ కోణాలను విశ్లేషించినప్పుడే గొప్ప కథవుతుంది. కేతుగారు అందులో సఫలమయ్యారు కాబట్టే గొప్ప కథకులు కాగలిగారు. ముడి విప్పలేని సంక్లిష్ట విషయాల్ని సైతం అలవోకగా కథలుగా మార్చిన నైపుణ్యం ఆయనది. మేమంతా సులభంగా నడిచేందుకు దారులు ఏర్పరిచిన మార్గదర్శకుల్లో అగ్రగణ్యులు ఆయన.

మా పెద్దాయన కోపగించుకుని మాట్లాడటం నేనెప్పుడూ చూడలేదు. హాస్య చతురత ఆయన స్వంతం. ఎంతటి గంభీరమైన వాతావరణాన్నైనా ఒక చతురు మాటతోనో, ఒక నవ్వు సంఘటనతోనో తేలిక పరిచేవాడు. ప్రతి మనిషిని గుండె లోతులు స్పృశించేలా పలకరించేవాడు. నన్నందరూ 'సన్నపురెడ్డి' అని పిలిచినా, ఆయన మాత్రం 'వెంకట్రామ్' అంటూ ఆప్యాయంగా దగ్గరికి తీసుకొని వీపు తట్టేవాడు. రచయితగా నా గమనాన్ని సునిశితంగా పరిశీలించి సలహాలిచ్చేవాడు. పొగడ్తలకు పొంగకుండా, తెగడ్తలకు కుంగకుండా నా పని నేను చేసుకుపోయే స్థితప్రజ్ఞత సింగమనేనిగారు, కేతుగారి వల్లనే నాకబ్బింది.




రాయలసీమకు సంబంధించిన అన్ని సమస్యల మూలాల్ని వెదకి పరిష్కారాల్ని సూచించిన నిఖార్సైన ప్రాంతీయ కథకులు కేతు విశ్వనాథరెడ్డి. ప్రాంతీయ జీవితాన్ని చిత్రిస్తూనే, ప్రాంతాలకు అతీతమైన సంస్కారాన్ని చైతన్యస్ఫూర్తిని భావోద్వేగాలని రగిలిస్తూ మానవ స్వభావాల్ని సమర్థవంతంగా ఆవిష్కరించిన అరుదైన కథకులు.

ఆయన మన నుంచి దూరమైన సందర్భంగా అశ్రునయనాలతో అంజలి ఘటిస్తున్నాను. ❊

# రెక్కలు

✻ కేతు విశ్వనాథ రెడ్డి



కేతు విశ్వనాథ రెడ్డి తెలుగు వచన సాహిత్యంలో మేరునగధీరుడు. కథలు రాసారు, నవలలు రాసారు. అనేక సాహితీ విమర్శనావ్యాసాలూ రాసారు. వీటితోపాటు కొడవటిగంటి కుటుంబరావు సాహితీ సాగరాన్ని మథించి, వారి రచనలన్నీ ఒక దగ్గర ప్రోది చేసి తొలిసారిగా వారి కథల్నీ, నవలల్నీ ఐదు సంపుటాలుగా విశాలాంధ్ర ద్వారా బయటికి తీసుకొచ్చారు. రాయలసీమ రాజకీయ, సామాజిక, నైసర్గిక రూపాలను వివిధ కోణాల నుంచి కథల్లోకి, నవలల్లోకి తీసుకొచ్చారు. వీరి కథ 'కూలిన బురుజు' అనేక భాషల్లోకి అనువాదమయ్యింది. కేతు విశ్వనాథరెడ్డి కథలు పుస్తకానికి *1996*లో కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం లభించింది. *10* జులై *1939*లో కడప జిల్లాలో జన్మించారు. వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలోను ప్రొఫెసర్‌గా పనిచేసారు. ఈ కాలంలోనే ఓపెన్ యూనివర్శిటీకి తెలుగు పాఠ్యాలను రూపొందించడంలో ప్రముఖ పాత్ర వహించారు. అభ్యుదయ రచయితల సంఘంలో ప్రముఖ పాత్ర వహించిన విశ్వనాథరెడ్డి *84*వ ఏట *22* మే *2023*న మరణించారు. వారికి నివాళిగా ఈ కథ...



ఆ ముగ్గురూ ఖాకీ దుస్తుల్లో ఉన్న ఆడపిల్లలని తెలుస్తూనే ఉంది, వాళ్ల ఎత్తుల్ని బట్టీ, కదలికల్ని బట్టీ. పోలీసుస్టేషన్ ముందు ముసలి కానిస్టేబుల్‌తో మాట్లాడుతూ ఆ ముగ్గురూ అటూఇటూ చూస్తూ నిల్చున్నారు.

వాళ్లకు దగ్గరలోనే మూడు బ్యాగులున్నాయి. మాకులాగే వాళ్లకు కూడా ఎలక్షన్ డ్యూటీ పడిన ట్లుంది. మా రూటు లారీ ఆగీ ఆగగానే ఆ ముగ్గురాడ పిల్లలూ బ్యాగులు పుచ్చుకొని లారీ వెనకవైపు నిల్చు న్నారు. ఇరవై, ఇరవై అయిదేండ్లలోపు వయసుండ వచ్చు. ఇంట్లో ఉన్న మా పెద్దమ్మాయి కన్నా పెద్దవాళ్లై ఉండరు. ఆ ముగ్గురి వయసులకూ అటూ ఇటూ వయసులున్న నా కూతుళ్లు చెయ్యలేని పని వీళ్లు చేస్తున్నారు. ముచ్చటేసింది. కానీ ఈ రకం డ్యూటీలో గొడవలేవయినా ఎదురయితే పాపం? భయమేసింది. ఆడపిల్లల తండ్రిగా శంకించడం, కీడెంచడం, భయ పడ్డం అలవాటయ్యాయి.

లారీ వెనుక తలుపు కుడిపక్క, మూలగా బాడీని ఆనుకొని వాళ్లను చూస్తూ ఆలోచనల్లో పడ్డాను. ఆ ముగ్గురిలో ముందు నిలబడి ఉన్న అమ్మాయి తల ఎత్తి నన్ను చూస్తూ తన స్నేహితురాళ్లతో అంది.

"ఎట్లాగే.... లారీ వెనక డోరు తియ్యమందాం."

తీస్తేనే మంచిదని నాకూ అనిపించింది. లారీలో వాళ్లను చూశాను. పి.ఓ.లు, ఎ.పి.ఓ.లు చర్చల్లో మునిగి వున్నారు. చర్చల్లో లేని మా ప్రిసైడింగ్ ఆఫీసర్ సిగరెట్ ఆనందంలో ఉన్నారు. డ్రైవర్ ఇంజన్ ఆపలేదు, సీట్లోంచి దిగలేదు. క్లీనరూ దిగిరాలేదు. రూటు ఆఫీసర్ క్యాబిన్‌లోనే వున్నట్లుంది. కానిస్టేబులే మాట్లాడి వచ్చినట్లుంది. ఏం చేయడమా అనుకుంటూ దిక్కులు చూస్తున్నాను.

"ఇదిగో! ఇట్లాగే... చచ్చుమొగమా, చిన్నప్పుడు చింతచెట్లెక్కలేదా?" అంటూ అంతలోనే ఆ ముగ్గురి వెనుక ఉన్న అమ్మాయి ముందుకొచ్చింది.

ముసలి కానిస్టేబుల్ హెచ్చరించాడు, బొంగురు గొంతుతో. "జాగ్రత్త! జాగ్రత్త! తల్లీ! నీకు ముందే తొందర పాటెక్కువ. కాలుజారి పడేవు. స్టేషన్‌లో నుంచి ఒక స్టూలన్నా తెచ్చుకొని ఎక్కండి."

అప్పటికే తొందరపాటెక్కువమ్మాయి లారీ బాడీ లోకి చేరింది. లారీ వెనుక తలుపు మీదకి వంగి చెయ్యి ఊపుతూ అంది. "జారిపడటానికి ఇదేమన్నా బాత్‌రూమా సార్. స్టూలూ వద్దు, గీలూ వద్దు. ఊఁ ముందా బ్యాగులందుకోండే."

కింద ఉన్న ఇద్దరమ్మాయిలూ మూడు బ్యాగుల్ని అందించారు. లారీలోని అమ్మాయికి సాయపడి బ్యాగుల్ని నేను పక్కన పెట్టాను, మా పోలింగ్ స్టేషన్ ఎన్నికల సామగ్రి ఉన్న గోనె సంచి పక్క.

"ఆ ఇప్పుడెక్కండి. ఇద్దరూ ఇద్దరే. ఏం హోం గార్డులో ఏమో? ట్రాఫిక్ కంట్రోలే వణికిపోతూ చేస్తారు. ఇప్పుడా పల్లెల్లో సెక్యూరిటీ!"

"ఏం చేస్తాం! మనరోజులిట్లా. కానీ, ఎక్కండి మరి. ముందు నువ్వు నా చెయ్యి గట్టిగా పట్టుకో. కుడి కాలిబూటు అక్కడ ఆ మెట్టు దగ్గర అదిమి ఎడమచేత్తో ఆ కడ్డీ పట్టుకొని ఎక్కు," గబగబా మాట్లాడుతూ, మరొకవైపు నవ్వుతూ ఆ ఇద్దరినీ ఒకరి తర్వాత ఒకరిని తొందరపాటమ్మాయి లారీలోకెక్కించింది.

గోనెసంచీమీద ముందువైపు నింపాదిగా కూర్చొని ఉన్న మా పి.ఓ. నాగేశ్వరరావుకు ఈ దృశ్యం ఆనందం కలిగించినట్లుంది. నా పక్కనున్న గోనెసంచీ మీదకు వచ్చి చేరాడు. ఆ ముగ్గురిలో ఓ అమ్మాయి గొణుక్కున్నట్లు అంది.

"ఇది తిమ్మసముద్రం రూటేనా?"

"ఏం మహాతల్లీ ఇది హిందూ మహాసముద్రం రూటనుకున్నావా? నీకెప్పుడూ ఏదో ఒక అనుమానమే. ఒక్క పనీ చెయ్యలేవు ఏ అనుమానమూ లేకుండా. ముందుగా నువ్వే లారీ ముందు కట్టిన బోర్డు చూశావు. మన పలావుల సారూ చెప్పాడు. తీరా అక్కడికి వెళ్లి నాయుడు కండ్రిగ ఇదేనా అనేవు. టోపీ లాక్కు పోతారు. మనం రెగ్యులర్ పోలీసులం కూడా కాదు. నోరు లేని జనం భయపడ్డానికి. చూడండి సార్!" తొందర పాటమ్మాయి నావైపు తిరిగి అడిగింది.

'ఏం చెప్పేది!' అని అందామనుకున్నాను. జవాబుగా నవ్వి ఊరుకున్నాను. ఆ అమ్మాయి కూడా బదులు నవ్వేసింది.


అటు తిరిగి తన స్నేహితురాళ్లతో మాటల్లో పడి పోయింది. తొందరపాటమ్మాయి కలుపుగోలుతనం చూసి నాలో నేనే మెచ్చుకోకుండా ఉండలేకపోయాను. ఈ అమ్మాయికి తొందరపాటెక్కువ అని పోలీసు కాని స్టేబుల్ అంటే అన్నాడు. కానీ, నాకట్లా అనిపించలేదు. మనస్తత్వంలో దృఢత్వం ఉన్నట్లుంది.

మనిషి సన్నగా ఉంది. మధ్యరకం ఎత్తు. పలచటి ముఖం. అతికినట్లు ముక్కు. గోధుమరంగు. నలుగురిలో ప్రత్యేకంగా కనిపించే అందం కాక పోవచ్చు. ముఖం తీరులో ఆకర్షణ ఉంది. కళ్లలో తెలివి, చిలిపితనం, ధీమా, నిర్లక్ష్యం కనిపిస్తున్నాయి. ఆషామాషీ మాటతీరులో కొంటెతనం ఉంది. ఆకట్టు కునే లక్షణముంది. సందడి పిల్ల అనుకున్నాను.

లారీ టౌన్ దాటి తిమ్మసముద్రం దుమ్ము రోడ్డు మీద నెమ్మదిగా వెళుతుంది.

స్నేహితురాళ్లతో మాట్లాడుతున్నదల్లా ఆగి ఆ సందడి పిల్ల నన్ను అడిగింది. "మీరే పోలింగ్ స్టేషన్ సార్?"

మా పి.ఓ. నాగేశ్వరరావు సమయం కోసమే



కూర్చున్నట్లు జోక్యం చేసేసుకున్నాడు. "మా ఇద్దరిదీ ఏరువపాళెం. నేను ప్రిసైడింగ్ ఆఫీసర్‌ని. ఈయన మా ఎ.పి.ఓ.."

నాగేశ్వరరావును ఆ అమ్మాయి ఎగాదిగా చూస్తూ అడిగింది. "ఏరువపాళెం హరిజనవాడా సార్?"

"ఆ అదే," అన్నాను నేను.

"నాకు డ్యూటీ వేసింది కూడా అక్కడే సార్," అంది ఆ అమ్మాయి.

"మీ... నీకా?" నాగేశ్వరరావు ఆశ్చర్యపోయాడు.

"అవును సార్. నాకే. మీకేసినట్లే. వీళ్లందరికీ వేసినట్లే," అందరినీ చూపుతూ అంది.

"మా... మన పోలింగ్ స్టేషన్‌కు ఎంతమంది పోలీస్ పర్సనల్స్‌ని వేశారు?"

'ఏం సార్ ! ఏ పదిమందో లేకపోతే ఎలక్షన్ డ్యూటీ చేసేటట్లు లేరే?"

ఆ మాట విన్న ఒక పి.ఓ. నవ్వుతూ అన్నారు.

"ఈ రూట్లోని స్టేషన్‌లు సమస్యలు లేనివి లెండి."

గత ఎన్నికలలో మా ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా వున్న ఆర్ట్స్ కాలేజీ లెక్చరర్ నాగేశ్వరరావ్ వైపు తిరిగి అన్నాడు. "మీకేం పరవాలేదు మీ ఎ.పి.ఓ.గారే అన్నీ చేసుకు పోతారు. చూసుకుంటారు. పోయిన ఎలక్షన్‌లో చూసినా కదా. కొంత సీరియస్ మనిషి. అయితేనేం! పనిలో అఖండుడు. బ్యాలెట్ల మీద సంతకాలు పెడుతూ మీరు కూర్చుంటే చాలు."

"అలా కింద వాళ్లకే బాధ్యత అప్పగించడం నాకు సుతరామూ ఇష్టముండదండి. ఆఫీసరనే వాడు వేయి కళ్లతో పని చేయించాలి ఎవరితోనైనా," మహిళా హోం గార్డుల వైపు ముఖ్యంగా సందడి అమ్మాయి వైపు చూస్తూ నాగేశ్వరరావు పి.ఓ. దర్పంతో అన్నాడు.

లెక్చరర్ నా వైపు చూసి నవ్వి, పక్క మిత్రులతో మాటలు కలిపాడు. వాదం ముగిసింది.

తిమ్మసముద్రం రూటులో మలుపు దారిలోని మొదటి పోలింగ్ స్టేషన్ చేరడానికి గంటపైగా పట్టింది.

అక్కడి పి.ఓ., ఎ.పి.ఓ.లతో సహా ఒక హోంగార్డు దిగింది.

లారీలోంచే మా సందడి హోంగార్డు రూటు ఆఫీసర్‌తో కేక వేసి చెప్పింది.

"సార్! రూట్ ఆఫీసర్‌గారూ! అది నోరు లేనిది. కొంచెం బాగా చూడమని అందరికీ చెప్పిరండి."

"అట్లానే అట్లానే," రూట్ ఆఫీసర్ హామీ ఇచ్చాడు.

మా హోంగార్డు మిత్రరక్షణ పద్ధతి చూసి ఆడపిల్లలంటే ఇట్లా ఉండాలి అని అనుకున్నాను. తిరిగి తిమ్మసముద్రం రూటులో పడి మరొక గంట ప్రయాణం చేసి రెండో పోలింగ్ స్టేషన్ చేరుకున్నాం. అక్కడ పోలింగ్ అధికారులిద్దరూ, అనుమానాల హోంగార్డు దిగాక మా హోంగార్డు ప్రిసైడింగ్ ఆఫీసరైన లెక్చరర్‌తో అంది.

"సార్ సార్! అది అనుమానపు పక్షి. మరేమీ అనుకోకుండా మీలో ఒకరిగా చూసుకోండి."

"అమ్మయ్య వీళ్లిద్దరికీ ఇక ఇబ్బంది లేదు మనం మిగిలాం. ఇంకెంత దూరమో? చీకటి పడేటట్లుంది," తనలో తాను మాట్లాడుకుంటున్నట్లు నా వైపు చూస్తూ మా సందడి హోంగార్డు అంది.

దూరం తెలియదు. ఈ రూటులో మాది చివరి పోలింగ్ స్టేషన్. జవాబివ్వలేదు.

ఈలోపు నాగేశ్వరరావు ఆ అమ్మాయితో మెల్లిగా కబుర్లు ప్రారంభించాడు. ఇప్పుడు లారీ బాడీలో ముగ్గురమే ఉన్నాం. నాగేశ్వరరావు కబుర్లు వినకూడదనుకున్నా సారం చెవులబడింది. మొదట్లో ఒకటి రెండు పొడి మాటల్లో ఆ అమ్మాయి ఉద్యోగ కర్తవ్యదీక్షను పొగిడాడు. ఆ తర్వాత వరుసగా తన చదువు, ఉద్యోగం, హోదా, అధికారాలు, ఇష్టాల దండకం చదివాడు. తను కాకినాడ ఇంజనీరింగ్ కాలేజీలో బి.ఇ. చదివాడట. కాలేజీ రోజుల్లో స్టూడెంట్ ఛైర్మన్ అట. తమది తాడేపల్లిగూడెం దగ్గరట. తమది మంచి ఆస్తి, పలుకుబడి ఉన్న కుటుంబమట. రోడ్ల, భవనాల శాఖలో చేరి ఐదేళ్లయ్యిందట. తమవైపు జనం చాలా నాగరికంగా ఉంటారట. ఇంతమందిలో ఆ అమ్మాయిలోనే నాగరికత చూసి ఆశ్చర్యపోయాడట. ఏ కళనుందో సందడి హోంగార్డు చురకలేయకుండా వింది. విందో లేదో?

మా పోలింగ్ స్టేషన్ ఏరువపాళెం హరిజనవాడకు చేరుకొనేసరికి చీకట్లు ముసురుకొస్తున్నాయి.

మా పోలింగ్‌స్టేషన్ హరిజనవాడకు అరకిలోమీటరు దూరంలో ఉన్న స్కూలు బిల్డింగు. ఇళ్లు లేని ఏరువపాళెం దాటి, మాలవాడ దాటి, హరిజనవాడ మీదుగా వచ్చి చేరుకున్నాం. లారీ ఆగాక నాగేశ్వరరావు ముందు దిగాడు. తన బ్రీఫ్‌కేసు అందివ్వమని పురమాయించాడు. అందించాను. అందుకొని మాటాపలుకు లేకుండా స్కూలు ఆవరణలోనికి కొంత దూరం వెళ్లి నిల్చొని ఒళ్లు విరుచుకున్నాడు. సిగరెట్ ముట్టించుకున్నాడు. ఎన్నికల సామాగ్రి ఉండే రెండు గోనె సంచుల్నీ, నా చిన్న సూట్‌కేసును, తన బ్యాగ్‌ను దింపుకోవడంలోనూ తొందరపాటమ్మాయే, సందడి పిల్లే, మహిళా హోంగార్డే తోడ్పడింది. అప్పుడా అమ్మాయి పేరు అడిగాను, చనువు తీసుకొని. పంకజం అని చెప్పింది.

"ఈ స్కూలు టీచరుదానా ఇక్కడ ఒక పోలింగ్ ఆఫీసర్. మనం వచ్చేదాకా ఉండమంటినే. ఉండి ఏర్పాట్లు అవీ చూడమని నిన్న చెప్పి పూడిస్తినే. మీరుండండి, నేనుదా పూడ్సి పంపుతాను. ఈ సర్పంచిదా వేలూరాస్పత్రిలో. వి.ఎం.లు, కె.ఎం.లు గోవింద కొట్టిరి. మాకుదా సావు," రూట్ ఆఫీసర్ అసహనంగా లారీ ఎక్కి వెళ్లబోతున్నాడు. స్కూల్ టీచర్ ఇద్దరు పిల్లలతో వచ్చాడు. వాళ్ల చేతుల్లో రెండు లాంతర్లున్నాయి. స్కూల్ టీచర్‌తో మాట్లాడి రూట్ ఆఫీసర్ వెళ్లిపోయాడు.

పిల్లలు మా సామాగ్రిని స్కూల్ గదిలోకి చేర్చారు. అది ఒకటే పొడవాటి గది. ఆ గదికి అటూ ఇటూ తలుపులైతే ఉన్నాయి. కిటికీల తలుపులైతే దాదాపు విరిగిపోయి ఉన్నాయి. స్కూల్ గదిలో రెండు టేబుళ్లు, రెండు చేతులు విరిగిన కుర్చీలు, రెండు

బెంచీలు వున్నాయి. ఒక మూల స్కూలు రికార్డు పెట్టె తాళం వేసి ఉంది. ఎడమవైపు ఒక మూల నాటిన రెండు కర్రల చుట్టూ రెండు దుప్పట్లతో ఆపాటికే 'బూత్' సిద్ధంగా ఉంది.

రెండు బెంచీలనూ నాగేశ్వరరావు ఎడమగోడకు దగ్గరగా పిల్లల చేత ఈడ్పించుకొని రాత్రి పడక సిద్ధం చేసుకున్నాడు. కుర్చీలో కూర్చొని బ్రీఫ్‌కేస్ చూసుకుంటున్నాడు. పంకజం కుడి గోడ దగ్గరలో బ్యాగు ఉంచింది. నేను మధ్యలో నా చిన్న సూట్‌కేసు పెట్టాను.

గోడలకు దిగకొట్టిన మాసిపోయిన దేశ నాయకుల ఫోటోలను చూస్తూ, అట్టల మీద రాసిన వాటిని నిశ్శబ్దంగా చదువుతూ గది చుట్టూ తిరిగి ఒక చోట నిలిచి పంకజం మాకు వినపడేటట్లు, "స్త్రీలను గౌరవింపుము," అని బిగ్గరగా చదివింది. "మంచివి రాశారు పిల్లలకు," అని అక్కడే నిలబడిన స్కూలు టీచర్‌ను మెచ్చుకుంది.

"ఇక్కడ ఎలక్ట్రిసిటీ లేదా?" అని టీచరును నాగేశ్వరరావు అడిగాడు.

"లైన్‌లు మాత్రం ఒక అరకిలో మీటరు దూరంలో పోతున్నాయి సార్. మా రెండు వాడల్లోనూ కిరస నాయల బుడ్లే లైట్లు," అని టీచరు నవ్వాడు.

"పెట్రోమాక్స్ లైటైనా దొరకదా?"

"ప్రయత్నిస్తిని సార్. దొరకలేదు. ఈ రెండు లాంతర్లలో ఒకటి మా ఇంట్లోది. రెండవది హరిజన వాడలోని వయోజన విద్యాకేంద్రానిది. ఎలక్షన్‌లో ఈ ఇబ్బందులు తప్పవు సార్. ముందు ముఖాలు కడుక్కోండి. అదో ఆ ఎదురు బోరింగ్ ఉంది. బక్కెట్టూ, చెంబు పెట్టిస్తిని. భోజనాలు ఒక గంటకు రెడీ అవుతాయి. కోడి కూడా కోయిస్తి. మీరు నాన్ వెజిటేరియన్ కదా?"

"వెజిటేరియన్," అన్నాడు నాగేశ్వరరావు.

"అడిగానని ఏమీ అనుకోకండి మీరు బ్రామ్మలా సార్," పంకజం నాగేశ్వరరావును అడిగింది.

"కాదు, మా ఇంట్లో అందరం వెజిటేరియన్ లమే. ఎగ్ కూడా తినం. మా బంధువుల్లో కూడా అందరూ అంతే. మీరు తింటే నాకు అభ్యంతరం లేదు."

తనకు పట్టింపులు లేవని పంకజం అంది.

"మాకలవాటే," అని నేనన్నాను.

స్కూలు టీచరు, "సాంబార్ కూడా చేయిస్తి సార్," అని పిల్లలను తీసుకొని వెళ్లిపోయాడు.

పంకజం తన టోపీ తీసి పక్కన పెట్టింది. సబ్బు తీసుకొని ముఖం కడుక్కొని వచ్చింది. నేనూ, నాగేశ్వరరావు బోరింగ్ దగ్గరకు నడిచాం. మేము తిరిగి వచ్చేలోగా పంకజం చక్కగా చీరలోకి మారి వుంది. జుట్టు దువ్వుకుంటూ ఉంది. పోనీటెయిల్ వేసుకుంది. పంకజం వంక నాగేశ్వరరావు కళ్లార్పకుండా తమకంతో చూడడం గమనించాను.

భోజనాల సందర్భంలో పంకజం కోడి ముక్కను కొరుకుతూ నాగేశ్వరరావును కదిలించింది. "కూటికి పనికిరాని బ్రామ్మణ్యం వదిలించుకోవాలని మేము చూస్తుంటే, అందులోకి కమ్మ బ్రామ్మలని, రెడ్డి బ్రామ్మలని మీరు జొరబడితే ఎట్లా సార్?"

నాగేశ్వరరావు ఆశ్చర్యపోతూ అడిగాడు. "నువ్వు బ్రాహ్మిన్‌వా... పంకజం?"

"ఆ... శుభ్రంగా. అక్షరాలా. వైఖానసులం. భారద్వాజస గోత్రం. ఇంటి పేరేమనుకుంటున్నారు? సేనాధిపత్యం! ఇప్పుడిట్లా హోంగార్డుల సేనలో రోజుకు పదిహేను రూపాయల దినకూలీలో ఉన్నాననుకోండి. అది వేరే సంగతి," పంకజం పడిపడి నవ్వసాగింది.

మా ఇంట్లో ఏరోజూ కూడా భోజనాల సమయంలో ఇంతటి సంతోష వాతావరణం నేను చూడలేదు. కడుపునిండా భోంచేశాను. అందరి భోజనాలయ్యాయి.

స్కూలు టీచరు పంకజాన్ని అడిగాడు. "రాత్రి మా ఇంట్లో పడుకొని ఉదయాన్నే రావచ్చు కదా సిస్టర్?"

"నాకేమీ ఇబ్బంది లేదు సార్. ఇది అడవి కాదు. తోడు మన సార్లున్నారు," అంది పంకజం.

పంకజం ఆ విషయాన్ని అంత మామూలుగా తీసుకోవడం చూసి చకితుణ్ణయ్యాను. పంకజాన్ని నాగేశ్వరరావు మర్మంగా చూసినట్లు నాకనిపించింది. నాది అనుమానమే కావచ్చు.

టీచరు, టీచరుతో వచ్చిన మరో ఇద్దరూ ఖాళీ గిన్నెలు తీసుకుని వెళ్లిపోయారు.

రెండు బెంచీల మీదా నాగేశ్వరరావు పడుకున్నాడు. రెండు నిమిషాలాగి, "నాకు వెలుతురుంటే నిద్ర రాదండి," అన్నాడు పైకప్పు కేసి చూస్తూ.

ఆయన వైపున్న లాంతర్ని ఆర్పివేశాను. మరొక లాంతర్ని పంకజం వైపు మూల బాగా వత్తి తగ్గించి పెట్టాను. గుడ్డి వెలుగులో నేను మధ్య పడుకున్నాను. పంకజం అటు చివర పడుకుంది.

నాకు ఒకంతట నిద్ర రాలేదు. కిటికీల్లోంచి బయట ఏమీ కనిపించడం లేదు. ఎక్కడో దూరం నుంచి ఏకతార మీద గొంతెత్తి పాడుతున్న ఒక తత్వం వినబడుతోంది. 'ఏమి తలచి నన్ను మోహిస్తివీ దేహ మేలాటిదని ఆలోచిస్తివి స్వామీ మోహమె కాని సార మేమియు లేదు. మోము కన్నులలోన మధురావు మాంసములే గాని,' అంటూ ఇలా పాటగత్తె పల్లవిని సాగదీస్తూ మళ్లీ మళ్లీ పాడుతోంది. నా చిన్నతనంలో ఆ పాటను మా ఊళ్లో సిద్ధమ్మ పాడుతుంటే చాలా సార్లు విన్నాను. పాటగత్తె కొన్ని నిమిషాలు ఆగింది.

'పుట్టి ఆ దారినే వస్తివి మరలా, ఆ దారి కాశిస్తివీ' అనే చరణాలు ఎత్తుకుంది. అది దేహం మీద ద్వేషమా? ఏ మోక్షం మీదో వ్యామోహమా? బతుకులోని బాధల్ని తట్టుకునే కవచమా? మనసు కకావికలమవుతోంది. ఈ పాట వింటుంటే నాగేశ్వరరావుకు ఏమనిపిస్తోందో? పంకజం నవ్వుకునే ఏ వ్యాఖ్య చేస్తుందో? మా అమ్మాయిలు వింటే ఏమంటారు? ఏమైనా జీవితాన్ని చూసే పద్ధతి ఇది కాదేమో! పాట ఆగింది. మధ్య మధ్య తీతువు అరుపులు వినిపిస్తున్నాయి. ఎప్పుడు నిద్ర పట్టిందో తెలియదు. ఏదో అలికిడైంది. మెలకువ వచ్చింది. చీకటి. ఏమీ కనిపించడం లేదు. మూలనున్న లాంతరు కూడా కునికి కునికి ఆరినట్లుంది.



ఆ చీకట్లో పంకజం గొంతు స్పష్టంగా వినిపించింది.

"ఏం పి.ఓ. సార్ ? నిద్ర రావడం లేదా? కొంప దీసి నన్ను మీ భార్య అనుకున్నారేమిటి?"

"ప్లీజ్! పంకజం! నెమ్మది," నాగేశ్వరరావు కంగారు గొంతు గుసగుసలు వినిపించాయి.

నేను లేచి కూర్చొని తల దగ్గరే పెట్టుకున్న టార్చి లైట్ వేశాను. పంకజం కాళ్ల దగ్గర నాగేశ్వరరావు వున్నాడు.

"ఏం సార్ మీరు బయటకేమన్నా పోవాలా?" అని అడిగాను.

"కొత్త చోటు నిద్ర రావడంలేదు. బయటకెళ్లి సిగరెట్ తాగుదాం అనుకున్నా. చీకటి తలుపు కనపడటం లేదు," నాగేశ్వరరావు అయోమయంగా జవాబిచ్చాడు.

అది అబద్ధమని తెలుస్తూనే ఉంది. ఆయన పడుకున్న వైపే ఒక తలుపు ఉంది. సిగరెట్టు అలవాటున్న మనిషి. అగ్గిపెట్టె దగ్గరుండకపోదు.



పంకజం వైపు చూశాను, నిశ్చింతగా అటువైపు తిరిగి పడుకుంది. టార్చిలైటు వెలుతుర్లో నాగేశ్వరరావు తడబడుతూ తన పడక దగ్గరకు చేరుకొని అక్కడున్న లాంతరు ముట్టించాడు. వత్తి పెద్దది చేసి, తలుపు తీసి బయటికి వెళ్లి ఐదు పది నిమిషాలున్నాడు.

ఈ లోపు, "ఏమ్మా పంకజం," అని పిలిచాను. గాఢంగా నిద్రపోతూ ఉంది. నాగేశ్వరరావు లోపలికి వచ్చాడు. లాంతరు వత్తి తగ్గించి పడుకున్నాడు. నేను నిశ్చింతగా నిద్రలోకి ఒరిగాను.

బోరింగ్ కొడుతున్న శబ్దం వినిపించింది. నిద్ర చెడింది. మండుతున్న కళ్లు తెరిస్తే చుట్టూ ఏమీ కనిపించలేదు. లాంతరు ఆరిపోయిందనుకున్నాను. టార్చి వెలుతుర్లో చూస్తే బెంచి మీద నాగేశ్వరరావు లేడు. నేలమీద పంకజం లేదు. అటూ ఇటూ తలుపులు రెండు తెరచి ఉన్నాయి. తలుపు దగ్గరికి వచ్చాను. పంకజం గొంతు వినిపించింది.

"సార్... పి.ఓ. సార్ ! ఇట్లా రావద్దు స్నానం చేస్తున్నా. నా శీలమేది పోదనుకోండి... అయినా మర్యాద. అయిదు నిమిషాలాగండి. ఇట్లా రావద్దు. ఆ లాంతర్ని లోపల పెట్టండి."

నేను, "సార్," అని నాగేశ్వరరావుని పిలిచాను.

గబగబా లాంతరుతో తిరిగి వచ్చి, నాగేశ్వరరావు వదరుతూ సంజాయిషీ చెప్పాడు.

"మీరూ లేచారా! మంచిదైంది. కడుపులో బాగా లేదండి," అంటూ కడుపు చేత్తో పట్టుకున్నాడు.

"ఇటువైపు పోదాం పదండి. నేను తర్వాత బక్కెట్‌తో నీళ్లు తెస్తాను," అన్నాను.

స్కూలు వెనుక ఉన్న మైదానంలోకి కొంత దూరం నాగేశ్వరరావుని తీసుకువెళ్లాను. లాంతరు ఒకచోట పెట్టి నేను దూరంగా నిలుచున్నాను. పది పదిహేను నిమిషాలు అటూ ఇటూ తిరిగి నాగేశ్వర రావు వెనక్కి వచ్చాడు.

"ఇప్పుడు నెమ్మదించిందండీ," అన్నాడు నాగేశ్వరరావు తన దొంగబుద్ధిని కప్పిపుచ్చుకుంటూ.

"అయితే నెమ్మదిగా రెడీ అవుదాం," అన్నాను.

నాగేశ్వరరావు మౌనంగా నా వెంట నడిచాడు. మేము స్కూలు గదిలోకి వచ్చే వేళకు పంకజం హోం గార్డు యూనీఫాంలో ఉంది. బూట్ల లేసులు కట్టు కుంటోంది.

ఏమీ జరగనట్లే, "తొందరగా మీరు తయారు కారా సార్?" అంది పంకజం.

ఎన్నికల తేదీనాటి మా దినచర్య మొదల యింది. ఎనిమిది గంటలకు పోలింగ్ ప్రారంభించాం. స్కూల్ టీచర్ ఒక పోలింగ్ ఆఫీసర్. మరో పోలింగ్ ఆఫీసర్ పక్క గ్రామం నుంచి వచ్చింది. ఇద్దరు ఏజెంట్లున్నారు. సమస్యలేవీ రాలేదు. వోటింగ్ మందకొడిగా సాగింది. వోటర్లను క్రమబద్ధంగా పంపడంలో పంకజం బాగా శ్రమపడింది. విసుగు లేదు. చాకచక్యంతో నవ్వుతూ, నవ్విస్తూ పని చేసింది. నాగేశ్వరరావు మొదట్లో బెట్టు చేశాడు. దర్పం ప్రదర్శిం చాడు. వ్యవహారాలన్నీ నేను, మరో ఇద్దరు పోలింగ్ ఆఫీసర్లే చూసుకున్నాం. సాయంకాలం నాలుగూ యాభై అయింది. డెబ్బై శాతం ఓట్లు పోలయ్యాయి.

"ఇక కట్టేద్దాం ఫారాలన్నీ పూర్తి చేసుకోవాలి. చాలా ప్రొసీజరుంది," అన్నాడు మా పి.ఒ నాగేశ్వర రావు.

"ఈ పదినిమిషాలు చూద్దాం సార్," అన్నాను.

"ఇంకెవరు వస్తారండి చాదస్తంగానీ," అని నాగేశ్వరరావు గొణిగాడు.

నాలుగైదు నిమిషాలుందనగా పంకజం లోనికి వచ్చి అంది. "సార్! ముప్పైమంది దాకా మిగిలి నట్లుంది. పదిహేనుమంది బయట ఉన్నారు. మిగతా వంద గజాల్లో దారిలో వస్తూ కనపడుతున్నారు."

"కుదరదు," అన్నాడు మా పి.ఓ. ఏజెంట్లు అప్పటికే వెళ్లిపోవడం గమనించి.

"ఇంకా మూడు నిమిషాలుంది కదా సార్. కూలికి వెళ్లేవాళ్లు. మనలాగా తీరిక ఉండద్దూ. చీట్లిచ్చి ఐదు దాటినా పోలింగ్ జరపండి సార్," అంది పంకజం.

"బూత్‌ను దృష్టిలో పెట్టుకుంటే, అట్లాగే చేయడం మంచిదనిపిస్తుంది సార్," అన్నాను.

మా పోలింగ్ ఆఫీసర్లు నన్ను సమర్థించారు. మా పి.ఓ. సణుగుతూ అంగీకరించాడు.

రైతులుండే పోలింగ్ కేంద్రమైతే ఆ సణుగుడు ఉండేది కాదనుకున్నాను. ఆరు గంటలకు పోలింగ్ పూర్తి అయింది. ఏడుకల్లా బ్యాలెట్ పెట్టెలకు సీలు వేయడం, మిగతా ఫారాలు పూర్తి చేయడం, కట్టడం వగైరాలు ముగిశాయి. స్కూలు టీచరు మాతోనే వున్నారు. మహిళా పోలింగ్ ఆఫీసరు వెళ్లిపోయింది. ఆలస్యం కావచ్చునని స్కూలు టీచరు భోజనాల ఏర్పాటు చేస్తానని వెళ్లి అన్నం, చట్నీ, మజ్జిగ తెప్పించాడు. తనకు భోజనం అక్కరలేదని నాగేశ్వరరావు అన్నాడు.

మేము భోజనం ముందు కూర్చున్నాం. నాగేశ్వరరావు మెరుపుదాడి చేశాడు. "పోలీసుస్టేషన్‌లో మానభంగా =లుంటాయని రాస్తుంటారు కదా? ఆడ పోలీసులు చాలకా?" ఈ ప్రశ్నకు నేను దిగ్భ్రాంతుణ్ణయ్యాను.

పంకజం భోజనం మధ్యలో లేస్తూ గంభీరంగా అడిగింది, "తెలుగు సినిమాల్లో అయితే మీ డైలాగు బాగుండేదేమో సార్. నాకు అన్నం సహించడం లేదు. ఆ మాట అనే నోటితో మీరెట్లా తినగలుగుతారో రోజూ?"

చావుదెబ్బ తిని కూడా నాగేశ్వరరావు రెచ్చిపోలేదు. దానికి సంతోషం! ఒక మహిళా హోంగార్డు ముందు ఆ మాట అనగలిగాడు గానీ, ఏ మగపోలీసు ముందో ఈ పెద్దమనిషి, ఈ అధికారి ఒక్కమాట అనగలడా అనుకున్నాను.

లారీ వచ్చింది, రాత్రి పదకొండు గంటల ప్రాంతాల్లో, అపరాత్రికి నియోజకవర్గ కేంద్రం చేరుకున్నాం. పని పూర్తయ్యాక మా పి.ఓ. వెళ్లొస్తానని కూడా చెప్పకుండా మాయమయ్యాడు.

పంకజం వీడ్కోలు చెప్పడానికి నా దగ్గరకు వచ్చింది. నా కళ్లలో నీళ్లు తిరిగాయి. నేను కదిలిపోయాను. "ఈ ఉద్యోగం ఎందుకు చేస్తున్నావమ్మా?" అన్నాను.

"పదోక్లాసు తప్పినదానికి మరేం ఉద్యోగం దొరుకుతుంది సార్? నా మీద ఆధారపడుతున్న వాళ్లు నలుగురున్నారు. నాన్న లేడు. ఎక్కడైనా ఏదో ఒకటి ఉంటుంది కదా సార్- అందులోనూ అందరికీ అలుసుగా కనిపించే మా ఆడాళ్లకు," అంది పంకజం.

"ఆ పి.ఓ. వెధవ..." మాట పూర్తిచేయలేకపోయాను.

"అదొక రకం ఊరకుక్క సార్. అదిలిస్తే పారిపోయే రకం," పంకజం పగలబడి నవ్వింది. "పిచ్చి కుక్కలు వెంటబడితే ఏం చేస్తావని ఆలోచిస్తున్నారు కదా సార్?"

ఎబ్బెట్టుగా నవ్వాను.

"శరీరం ఒంపుసొంపులు తప్ప ఏదీ కనిపించని సంస్కారం మగాళ్లలో ఉన్నంతకాలం నా బాధలైనా, మీ బిడ్డల బాధలైనా, మరొకరివైనా ఇంతేనో, ఇంతకన్నా ఘోరమో కదా సార్? మీరైతే ఏం చేస్తారో చెప్పండి?"

వణికిపోయాను.

పంకజం నవ్వుతూ శెలవు తీసుకుంది.

రామబాణం చెట్లు రాల్చిన పూలమధ్య చీకటిని చీల్చలేని కాంతిరేఖల మధ్య పంకజం టకటక సాగిపోతోంది.

మా అమ్మాయిలను ఇన్నాళ్లు కాపాడుతున్నాయనుకుంటున్న మా రెక్కలు ఎంత బలహీనమైనవో ఆ క్షణంలో తెలిసి వచ్చింది.

*ఇండియా టుడే, జనవరి 1991*




# లేడీస్ టైలర్

అలా చాలాసేపు నిలబడ్డ నాకు కాళ్లు లాగడంతో ఆ తెల్లసోఫాలో కూలబడిపోయేను. గంటకాదు గంటన్నర కాదు. ఎంతసేపు వెయిట్‌చేసినా రాలేదు.

ఆ దళసరి నీలం కర్టెన్ లాగి అద్దంలోంచి చూస్తుంటే విచిత్రం! మబ్బుల్తో నిండిపోయుంది ఆకాశం. వీస్తున్న గాలికి చెట్లకింద రాలిన ఆకులు ఎగురుతున్నాయి. బయటికొచ్చి కారెక్కి కూర్చున్నాక "ఎక్కడికెళ్లమంటారు?" అరవంలో అడుగుతున్నాడా డ్రైవర్ సెందిల్.

"ఆళ్వార్‌పేటలో సినిమా ఆఫీసుకి."

కారు దిగి లోపలికొన్తుంటే ఆ స్రవంతీ ప్రొడ్యూసర్లతో మాటాడతా కనిపించిన సత్యంగారు నన్ను చూసి కొంచెం ఆగేరు.

ఆళ్లంతా మాటాడుకుంటున్నది పొద్దుట రిలీజైన ఆలాపన సిన్మా గురించి. బెజవాడనించీ గుంటూరు నించీ ఫోన్లొచ్చినియ్యంటాళ్లకి.

చాలా తేడా చేసిందా ఆలాపన సినిమా. ఆ ప్రదీప్‌శక్తి క్యారెక్టర్‌కి రివర్సైపోతున్న జనం హాల్లోంచెళ్లి పోతున్నారన్న మాట విన్నాకా, ఈ సినిమా రీరికార్డింగ్ టైములో, 'ప్రేక్షకుల్నెప్పుడూ హర్ట్ చెయ్యకూడదు,' అన్న ఇళయరాజా మాటలు గుర్తుకొచ్చినియ్యి.

సత్యజిత్‌రే, శాంతారామ్, బిమల్‌రాయ్, గురుదత్ సినిమాలు చూసి చూసి ఏవేవో చేసేద్దామని ఎంతో ఇదైపోయేను. విన్న నౌషద్, బడేగులాం ఆలీ, అంజాద్ ఆలీఖాన్... సంగీతాన్ని మరి మర్చిపోయే ప్రయత్నం చేద్దామన్న ఆలోచనకొచ్చేస్తున్నాను.

గ్రామీణ వాతావరణంలో ఒక శృంగార కావ్యం లాగ తీద్దామనుకున్న సినిమా ఇప్పుడు ఫక్తు కామెడీ చేసెయ్యాలి. ముందే ఫిక్సయిన టైటిలు. తనికెళ్ల భరణి కామెడీ బాగుంది. పైగా నాకిది కొత్త సబ్జెక్టు.

మ్యూజిక్ ఇన్‌చార్జ్ కళ్యాణం దగ్గరకెళ్లి, "ఈసారి బయటూళ్లు అదీ వెళ్లక్కర్లేదు. లోకల్లోనే చేద్దాం కంపోజింగు," అన్నాను.

"అయితే... ఎల్లుండి మధ్యాహ్నం ఖాళీ వుంది.

వీజీపీలో పెట్టుకుందామా సిట్టింగూ?" అంటే, "సరే," అన్నాను.

ఆవేళ మధ్యాహ్నం కంపోజింగ్‌కి ఇళయరాజాతో పాటు వచ్చిన ఆయన చిన్న కొడుకు చేస్తున్న అల్లరి ఇలాగలా లేదు.

నేను చెప్పిన సిట్యుయేషన్‌కి ట్యూన్ చేస్తుంటే తలుపు తీసుకుని స్పీడుగా వచ్చిన కుర్రోడు ఆ హార్మోనియం బెల్లోస్‌ని కాలితో తన్నేస్తుంటే పాడ్డం ఆపి ఆ కుర్రోడ్నే చూస్తున్న ఇళయరాజా, "ఈ హార్మోనియం పెట్టె సంపాదించడానికి ఆనాడు ఎన్ని కష్టాలు పడ్డానో నీకేం తెల్సురా," అంటా ఎటో చూస్తా నవ్వుకుని, మళ్లీ పన్లో పడ్డారు. మరైతే, ఆ చిన్ని కుర్రోడే తర్వాత కాలంలో యువన్ శంకర్‌రాజా.

మొన్న ప్రేమించు పెళ్లాడు రిలీజు తర్వాత హీరో గాకుండా మంచి మంచి క్యారెక్టర్స్ రావడంతో చాలా బిజీ అయిపోయిన రాజేంద్రప్రసాద్ డేట్లు ఆ వచ్చే నెల నించి వరసగా దొరకడంతో కోనసీమలో సింగిల్ షెడ్యూల్లో చేసేద్దాం అనుకున్నాం.

కానీ, మూడు పాటల రికార్డింగులకే దొరికి నియ్యి డేట్లు.

కళ్యాణం దగ్గరకెళ్లి, "ఈ సినిమాలో నాలుగు పాటలే కళ్యాణం సామీ. ఒక విలేజ్‌లో షూటింగు. ఇంకో పాటకి మళ్లీ వెళ్లడానికి మా బడ్జెట్టు చాలదు. ఇంకొక్క కాల్‌షీట్ ప్లీజ్," అన్నాను.

తెగ విసిగేసుకున్న కళ్యాణం "ఎప్పుడూ లాస్ట్ మినిట్‌లో వచ్చి టెన్షన్ పెడతావ్. ఈసారి ఏమాత్రం కుదరదు. ఇదిగో ఇంకో విషయం," అన్నాడు.

"ఏంటీ?" అన్నాను.

"బాలూ సర్ డేట్లు లేవు. ఎవరన్నా ట్రాక్ సింగర్‌తో పాడించేసుకునెళ్లి షూట్ చేసుకురా. తర్వాత మిక్స్ చేసుకుందూగాని," అంటా వెళ్లిపోయాడు.

ప్రొడ్యూసర్స్‌లో ఒకడైన తమ్ముడు సత్యం ట్యూన్లు వింటున్న నా దగ్గరకొచ్చి, "ఇది భలేగుం దండీ," అన్నాడు.

'చరణం లేదుగదా... చేయిద్దాంలే,' అనుకుం టుండగా ఫైనలైజ్ అయిన ట్యూన్లు మళ్లీ వింటు న్నాను. అన్నీ సాదాసీదా ట్యూన్లు వేటిలోనూ ఒక లోతు లేదు. ఒక అద్భుతమైన బెండ్ లేదు. వాటికి సాహిత్యం రాయడానికొచ్చే సీతారామశాస్త్రిగారు భరణితోపాటు సరదాసరదా కబుర్లు చెబుతా ఎప్పుడూ ఈ ఆఫీసులోనే ఉండిపోయేవాడు.

వీళ్లిద్దరికీ మధ్యలో కెమెరామెన్ హరి అను మోలు, సత్యంగారు, ప్రొడ్యూసర్లు సందడే సందడి మరి.

*

"కుడితొడమీద పుట్టుమచ్చని వెతికే పనిలో వేడెక్కిపోయిన సుందరం ఆ అమ్మాయిల్ని అనుభ విస్తాడు," అంటాను నేను.

"కాదు అలా సెడ్యూస్ చేయకుండా ఉంటేనే హీరో మీద సింపతీ వస్తుంది" అంటారు సత్యంగారు.

"వయసులో ఉన్న కుర్రోడు అక్కడదాకా వెళ్లాక వెనక్కెందుకొస్తాడు," అని నేను. "అది నిజమే కావచ్చుగానీ, ఏం చెయ్యకపోతేనే సింపతీ వస్తుందాడి మీద," అంటారు సత్యంగారు.

షూటింగ్ టైము దగ్గర పడ్తుంది. ఇక్కడ విషయం తెవలడం లేదు.

గోడ ఈ చివర్నుంచి ఆ చివరిదాకా పరుపులున్న ఆ సిట్టింగ్ రూమ్‌లో గిజగిజలాడతా ఏదో పనుండి రవి కిషోర్‌గారి రూమ్‌లోకెళ్తున్న నేను హాలు దాటతా చేతుల్లో సెంట్ బాటిల్స్ పట్టుకు నిలబడ్డ ఆ మనిషి నలా చూస్తూ ఉండిపోయాను.

కాస్త లావుగా ఎత్తుగా ఉన్న అతని కళ్లు కాస్త పెద్దవిగా ఉన్నట్టనిపించింది.


అతన్నే చూస్తా ఉండిపోయిన నేను, "సినిమాలో వేషం వేస్తావా?" అన్నాను.

"నేను వేషం కోసం రాలేదు. బర్మా బజార్నించి సెంటు సీసాలు తీసుకుని సినిమా ఆఫీసుల్లో అమ్ము కుంటుంటాను. ఇది నా వృత్తి," అన్నాడు తమిళంలో.

"ఈ సినిమాలో వేషం ఉంది వేస్తావా లేదా?" అన్నాను.

ఆ తర్వాత అతన్నోనే విలన్ వెంకటరత్నం అసిస్టెంటు జట్కా శీను వేషం వేయించేను.

*




రికార్డయిపోయిన మూడు పాటల్నీ పాడించడం కోసం చూస్తుంటే చక్రవర్తిగారి దగ్గర కంపోజింగ్ అసిస్టెంటుగా పనిచేస్తున్న నాగూర్ అనే అతను అచ్చం బాలూగార్ని ఇమిటేట్ చేస్తా పాడ్తున్నాడని తెల్సి కబురు చేసేను.

అలా వచ్చినా నాగూర్ ట్రాక్ కోసం పాడినట్టు గాకుండా మూడు పాటలూ పాడేస్తుంటే వచ్చిన సత్యంగారు, "దీపని పెడదాం అన్నావ్ గదా?" అన్నారు.

"ఔను... మొన్న స్వాతిముత్యం టైములో చూసినప్పట్నించీ మరీ అనుకుంటున్నాను," అన్నాను.

"తాజ్ హోటల్లో దిగిందంట. రూమ్ నంబరు కనుక్కుని చెబుతాను మధ్యాహ్నం వెళ్తావా?" అన్నారు.

"ఇవాళ సాయంత్రందాకా ఈ పాటల గొడవ ఉంది రేపెళ్తాను," అంటా ఆ నాగూర్‌తో పాడించే పనిలో ఉన్నా సన్నగా అవయవ సంపదతో నిగనిగలాడిపోతున్న ఆ దీపే గుర్తుకొస్తుంది. ఆ మనిషికి ఇద్దరు బాడీగార్డులంట. ఆ తమిళ సినిమాలో కమల హాసన్ పక్కన ఎంత గొప్పగా ఉందీ ఆ దీప అనుకుంటూ ఆ రాత్రి ఆఖరి పాట రికార్డింగయ్యాక కార్లో ఇంటికొస్తున్నాను.

సుతిమెత్తని అందాలతో అతిమెత్తగా కదిలిపోతున్న ఆ దీప ఒంటిమీద జాకెట్టు ఉన్నట్టుండి చిరిగిపోతే దాన్ని విప్పేసి ఆ గ్లాస్కో చీర పైటని ఒంటిమీద కప్పుకున్న ఆ దీప సరాసరి టైలర్ సుందరం దగ్గరకొచ్చి కొంచెం కుట్టిపెట్టమంది.

ఒంటి మీదేసుకుని విప్పేసిన గుడ్డని ఏ టైలరూ కుట్టడు. చాకలోడు ఇస్త్రీ కూడా చెయ్యడు. కానీ, ఆ దీప తొడుక్కుని విప్పిన ఆ జాకెట్టులోంచి గమ్మత్తైన ఆడవాసన రావడంతో, పొద్దుటే కుట్టేసి మీ ఇంటికి పట్టుకొచ్చి ఇస్తానని చెప్పి ఆ మనిషిని పంపేశాక, ఆ రాత్రంతా ఆ మాసిన జాకెట్టు వాసన చూసుకుంటూ నల్ల బిన్నీ దుప్పటి కప్పుకు పడుకున్నాడు.

ఈ సీన్ పెర్‌ఫెక్ట్‌గానే కన్సీవ్ చేశానుగానీ ఎందుకో రాసి స్క్రిప్టులో పెట్టబుద్దెయ్యలేదు.

పాటల వాయిస్ మిక్సింగులయ్యాక తాజ్ హోటల్లో ఉన్న ఆ దీపని చూడ్డానికెళ్తే మళ్లీ అదే విప్పేసిన జాకెట్టు సీను గుర్తొస్తుంది.

ఆ తాజ్ స్టార్ హోటల్ లిఫ్ట్ దిగుతా ఇంకోసారను కున్నాను. 'సన్నగా నాజూగ్గా ఎంత బాగుందా దీప!'

*

సిట్టింగ్ రూమ్‌లో కూర్చుని పాటలు వింటుంటే లోపలికొచ్చిన సత్యంగారు, "ఇంక వారం ఉంది షూటింగ్. ముందే వెళ్లి లొకేషన్లు చూడక్కర్లేదా?" అన్నారు.

"అక్కర్లేదు," అన్నాను.

"ఎందుకూ! కోనసీమంతా నీకు తెల్సునా?" అన్నారు.

కాదంటా నవ్వేసిన నేను, "సినిమాటోగ్రాఫర్ వి.ఎస్.ఆర్. స్వామిగార్ని నేనో గురువులా భావిస్తాను. పసలపూడిలో సిరిసిరిమువ్వ సినిమా షూటింగ్ జరిగిన టైములో ఒక మాటన్నారంట," అన్నాను.

"ఏ మాటన్నారు?"

"రండి ఆ పసలపూడి విలేజ్ లొకేషన్లు చూద్దారి," అని అసోసియేట్ డైరెక్టరంటే... "మీకో విలేజ్ తెలిస్తే చాలు అన్నీ అలాగే ఉంటాయి." కాబట్టి, మనం కల తిరిగి చూడక్కర్లేదని అర్థం చేసుకున్న ఆ సత్యంగారు వెళ్లిపోతుంటే ఆయన్నాపి, "షూటింగ్‌కి మూడ్రోజుల ముందెళ్దాం," అన్నాను.

ఆ సినిమా ప్రొడ్యూసర్స్ ముగ్గుర్లో ఒకరైన సాయిబాబుగారు నన్నా చిన్ని టౌన్లో తిప్పుతా, "దీన్ని రాజోలు అంటారు," అన్నారు.

నవ్వేసిన నేను, "ఈ రాజోలంటే చాలా ఇష్టం నాకు," అన్నాను.

"ఎందుకిష్టం?" అన్నారు.

"గోదావరి పాయ ఈ రాజోలు పక్కనించే వెళుతుంది గాబట్టి. మనం కేంప్ ఈ ఊళ్లో చేద్దాంగానీ, షూటింగ్ మట్టుకు ఇక్కడ కుదరదు," అన్నాను.

మధ్యాహ్నం తర్వాత ఆ రాజోలుకి తొమ్మిది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ వూరు అచ్చమైన పల్లెటూర్లా గుంది. ఎడంపక్క అందమైన చెరువు. దానికి ఆ పక్క అంచున తెల్లటి దేవుడి గుడి. ముందున్న ఊరి వీధుల్లో ఎక్కడో ఒకటీ అరా గాలిమేడలు తప్పించి మిగతావన్నీ పెంకుటిళ్లూ, మండువా లోగిళ్లే. ఊరంతా పచ్చటి తోటలూ, కొబ్బరి చెట్లమయం. ఏ పక్క చూసినా నీడలే. ఎండిపోయిన ఆకు కనీసం ఎగురుతా కూడా కనిపించడంలేదు. ఊరికాపక్క దూరంగా ఉన్న ఆ పొడుగాటి వీధిలో ప్రతి ఇంటి ముందూ అందమైన ఆకు సంపెంగ, పారిజాతం చెట్లు, వాటితోపాటు మిగతా పూల మొక్కలు. ప్రతి ఇంట్లోనూ నూర్జహాన్ సెంటులాగ గుమగుమలాడిపోతున్న అందమైన ఆడోళ్లు. వాళ్లంతా కళావంతులు. వాళ్లుండే ఆ వీధిని సత్తెమామ్మగుడి వీధి అంటారంట. అనాదిగా ఈ వీధిలో ఉంటున్న ఆ కళావంతులు ఈ వూరి మగాడ్నెవర్నీ వాళ్లిళ్లల్లోకి రానివ్వరు. ఎందుకంటే ఆ మగాళ్లంతా ఈ ఆడోళ్లకి అన్నలతోనూ, నాన్నలతోనూ సమానం.


విన్న నా మనసదోలాగైపోవడంతో చల్లగా ఉన్న ప్రతి ఇల్లూ చూసుకుంటా ఆ వీధి చివరికొచ్చేసి ఎడం పక్కకి తిరిగానో లేదో ఊరి ప్రధానమైన వీధి. ఎకరం నేలలో లోపలెక్కడో వాడపల్లి పెంకుటిల్లు చుట్టూ తెల్లటి ప్రహరీ. ఆ చెక్కగేటుకి ఎడాపెడా ఉన్న ఎత్తైన ఆ సిమెంటు దిమ్మలమీద ప్రశాంతమైన ముఖాల్తో ఎద్దుబొమ్మలు. వీధిచివర్లో ఉన్న ఈశ్వరుడి గుడి ముందు రాలిన గన్నేరుపూలు, దానిపక్కనే ఉన్న ఆ పూజారిగారి పెంకుటింటి ముందా ముసలమ్మగారు, నులకమంచం మీద పరిచిన వాయిలు చీర మీద గుమ్మడి వడియాలు పెడుతుంటే, ఇళ్ల నీడల్ని తొక్కుకుంటా వెళ్తుందా ఆబోతు.

ఒకో అడుగూ వేసుకుంటూ వెళ్తుంటే అరుగులు కిందకుండి వెనకవేపు పడిపోయున్న ఆ పెంకుటిల్లు కనిపించింది.

వెంటనే హీరో సుందరంగాడి మిషను ఈ అరుగు మీదే ఉంటది అనేసుకుంటా పక్కనే ఉన్న ఆ కెమెరా మేన్ హరి అనుమోలుతో అదే అన్నాను. ఈవూరి పక్కనే ఉన్న పెద్దపట్నం (గ్రామం)లో ఆ పురాణం పేరిశాస్త్రిగారిల్లు చూసి నీలవేణి ఇల్లుగా ఇది బాగుంటుంది అనుకున్నాం. ఊరికి ముందున్న చెరువు పక్కనే మూతబడున్న ఆ చిన్ని గవర్నమెంటోళ్ల డిస్పెన్సరీ చూసి ఏఎన్నెమ్ దయ పనిచేసేది ఇందులోనే అనేసుకున్నాక, ఊరికింకోపక్క పంటకాలవ పక్కనే ఉన్న కొబ్బరితోట మధ్యలో ఆ పత్సమట్ల శ్రీహరిరాజుగారి పెంకుటిల్లుని చూస్తా, "ఇది నాగమణి ఇల్లు," అన్నాను.

*

ప్రొడ్యూసర్స్‌లో ఒకరైన సాయిబాబుకి బంధువు ఆ బిక్కిన సీతారాంబాబు గారింటిల్లిపాదీ సత్యసాయి బాబా భక్తులు. సంవత్సరంలో సగం రోజులు పుట్టపర్తిలోనే ఉంటారంట ఆ ఇంట్లో పెద్దోళ్లు. ఇక్కడి పొలాలూ, ఊరి మొదట్లో పెట్రోలుబంకూ చూసుకునే ఆ సీతారాంబాబు, "మీకు పనికొచ్చే ఒక చక్కటి మనిషిని అప్పగిస్తానుండండి," అంటా ఒక చెయ్యి



పోలియోతో పనిచెయ్యని బలమైన ఆ కుర్రోడైన ముదునూరి అక్కిరాజుని మాకు పరిచయం చేసేరు.

అందర్నీ నవ్విస్తూ తను నవ్వేస్తూ ఒంటి చేత్తోనే ఇష్టానికి చెలరేగిపోతున్న ఆ అక్కిరాజు గురించి ఒక విషయం తెల్సిన మా హరి అనుమోలు ఢామ్మని పడిపోతే ఎందుకూ పడిపోయావన్నారు సత్యంగారు.

"ఈ రాజుగారి గురించి వార్త వింటే నేనేగాదు మీరూ పడిపోతారు," అన్నాడా హరి.

"ఏ వార్త?"

"ఆ ఒంటి చేత్తోనే బాట్మింటన్ ఆడే ఈ ముదునూరి అక్కిరాజుగారు జిల్లా కెప్టెన్ అంట."

"ఔనా!!!" అన్న సత్యంగారు పడిపోలేదుగానీ అంతపనీ చేసేరు.

"అక్కిరాజుగారూ! ఎల్లుండి ఈ సినిమాలో విలన్ వెంకటరత్నం ఇంట్రడక్షన్ సీన్ తియ్యాలండీ," అన్నాను.

విని నవ్వేసిన అక్కిరాజు, "తియ్యండి మీరొచ్చింది అందుకేగదా?" అన్నాడు.

"ఆ రేవులోకి ఒక లాంచీ వచ్చే ఏర్పాటు చెయ్యాలి మీరు."

"లాంచీ అంటే రాజమండ్రి నించి రావాలి... పోనీ పడవలోంచి దిగడం కుదరదా ఆడు?"

"లాంచీ కావాలి అక్కిరాజుగారూ."

*



గోదారి గాలి చల్లగా వీస్తున్న ఆ వేసవికాలం పొద్దుటపూట మా యూనిట్ అంతా పెదపట్నం రేవులో దిగింది.

గన్నవరం దగ్గర్నించి వచ్చే వైనతేయపాయ ఈ పెద్దపట్నంలాంటి కొన్ని రేవుల తర్వాత బెండమూర్లంక దాటి ఓడలరేవు (ఆ రేవు పేరది) దగ్గర సముద్రంలో కలుస్తుందంట.

రేవులోకొచ్చి ఆగిన ఆ లాంచీలోంచి పులిలా బయటికొచ్చిన వెంకటరత్నం పెద్ద అంగలో ఒడ్డు మీదికి దూకి పెద్దపెద్ద అడుగులేస్తూ నడుస్తుంటే వెనకాలే పరుగెడ్తున్న గుగ్గిళ్ల శీను.

మళ్లీ ఒక్క జంపుతో గుర్రబ్బండిలో దూకిన మరుక్షణం పెద్దగా అరిచిన ఆ గుర్రం గేలాపెత్తడం మొదలెట్టింది.

ఆ సీన్ తర్వాత బ్రేక్‌ఫాస్ట్ కోసం అరగంట బ్రేక్. ఆ తర్వాత ఆ వూళ్లోనే ఆ సుబ్బారాయుడి గుడివీధిలో వున్న ఆ పురాణం పేరిశాస్త్రిగారి పాతింట్లో నీలవేణి సీన్లు.

*

ఆ దీపాల వేళప్పుడు షూటింగైపోయాక వెనక్కి మళ్లేం.

ఊళ్లో పెద్దమనిషి హేమసుందర వెంకట్రావుగారి పాత డాబా ఇంట్లో నా మకాం. నాకు తోడుగా మద్రాసు నించి తెచ్చుకున్న మదన్ అనే అరవ తెలుగతను కారు దిగి లోపల కొస్తుంటే పరుగెట్టుకుంటూ నాకెదురొచ్చేడు.

అతని చేతిలో ఉన్న కవర్ని చూసి, "ఇదేంటి మదన్?" అన్నాను.

"మీకొచ్చిందీ కవరు," అంటూ అందించి వెళ్లిపోతుంటే దానిమీద నా పేరు రాసి కేరాఫ్ అడ్రసు మొన్న పరిచయమైన ఆ రాజోలు డాక్టర్ బిక్కిన జానకి రామారావుగారిదుంది.

స్నానం చేసి చదూదాం అనుకుంటుండగా వచ్చిన మదన్, "మీకోసం వేడ్నీళ్లు కలిపేసి ఉన్నాయి బాత్‌రూమ్‌లో," అన్నాడు.

"ఆ ఉత్తరం మీకెలా వచ్చింది?" అన్నాను.

"ఆ డాక్టర్‌గారి తాలూకు మనిషొచ్చి ఇచ్చెళ్లాడు. ఆ(శ్రె)లెడీ మీరు చెప్పారంటగదా?" అన్నాడు.

"ఔను చెప్పాను... వస్తుందని," అనుకుంటూ స్నానం చేస్తా, 'ఏం రాసుందో దాంట్లో?? ముందు అది చదివేసేకానే మిగతా పన్లు,' అనుకుంటా గబగబా ఆ పనికానిచ్చి వచ్చేటప్పటికి వచ్చిన ఆ బ్రౌన్ కవరు కనిపించలేదు.

ఈ కిటికీలోంచొచ్చే గాలికి ఎగిరిపోయుంటది అనుకుంటా మంచం కింద వెతుకుతుంటే, "డిన్నర్ రెడీ," అంటా వచ్చిన మదన్, "ఇప్పుడే ఒక మనిషి వచ్చెళ్లాడు. ఆకెళ్ల రామకృష్ణంట ఆయనపేరు. లోకల్ ఆంధ్రజ్యోతి రిపోర్టరంట," అన్నాడు.

ఎంత వెతుకుతున్నా కనిపించడంలేదా ఉత్తరం. 'కొంపదీసి ఆ వచ్చిన రిపోర్టరు పట్టుకుపోలేదుగదా? ఆ ఉత్తరం పేపరోళ్ల చేతిలో పడితే ఇంకేవన్నా ఉందా?'

టెన్షన్ మొదలైంది నాలో.

అన్నం తినడం మానేసిన నేను, ఆ మదన్‌తో కలసి ఆ ఉత్తరం కోసం ఎంత వెతికినా కనిపించక పోవడంతో అనుమానమొచ్చి, "ఇదిగో మదన్...ఆ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పేరేంటన్నావ్?"

"ఆకెళ్ల రామకృష్ణ... ఫ్రీలాన్స్ రిపోర్టరంట."

ఇంక రేపు తీసే సీన్ల గురించి ఆలోచించడం మానేసిన నాకు ఆ రాత్రంతా ఒకటే టెన్షను.

*

సుందరం మిషను ఆ అరుగుమీదే అనుకున్న అరుగులు కిందకున్న ఆ బోళ్ల నర్శింమ్మూర్తిగారి పెంకు టింట్లో షూటింగు.

"వెంకటరత్నాన్ని బెదిరిస్తున్నట్టు రిహార్సలు చేసే సీన్ కదా సార్ ఇప్పుడు తీసేదీ?" అంటా వచ్చేడు భరణిగారు.

"ఓ పక్కనించి టైమవుతుంటే ఆర్టిస్టులకి సీను చెప్పకుండా నా దగ్గరకొచ్చేరేంటీ?" అంటా చిరాకు పడ్తుంటే పడతాలేస్తూ వాళ్ల మధ్యలోకి పరుగెట్టేడు. ఈలోగా వచ్చిన కొత్త కాస్ట్యూమర్ రవి తను కుట్టిన ఆ చారల పైజమా పట్టుకొచ్చి చూపించి, "ఇది ఎవరి కెయ్యాలి సార్?" అన్నాడు.

"ఎవరికంటావేంటయ్యా ఆ రాజేంద్రప్రసాద్‌కి" అంటుంటే నా చిన్నప్పుడు రామచంద్రపురంలో ఇలాంటి పట్టాపట్టీ చారల పైజమాలేసుకుని సైకిలు తొక్కుకుంటా పోయిన మనుషులు కొందరు గుర్తు కొస్తున్నారు. నిజమే అప్పుడెప్పుడో కొడవటిగంటి కుటుంబరావుగారన్నట్టు జీవితంలో చూసిందే రాయాలి. జీవముండేది అందులోనేగదా? అనిపించింది.

ఆ కామెడీ సీను తీస్తుంటే వెనకే ఉన్న ఆ సత్తెమ్మామ్మ గుడివీధిలో ఆడోళ్లంతా ఆళ్ల గుమ్మాల దగ్గర నిలబడి చూస్తా నవ్వుతున్నారు. అది చూస్తున్న నాకు తెగ పెరిగిపోతుంది హుషారు. వాళ్ల నవ్వుల్ని పెంచడం కోసం కామెడీని తెగ ఇంప్రొవైజ్ చేసుకుంటా పోతుంటే తెగ పండిపోతుందా సీను.

టీ తెచ్చేడు ప్రొడక్షన్ చంద్ర.

మరాఠీలో ఒక డైరెక్టరెవరో తన షూటింగు జరిగే లొకేషన్‌కి జనాన్ని పిల్చి చూస్తున్న వాళ్ల రియాక్షన్స్ పెరిగేలాగ సీన్ ఇంప్రొవైజ్ చేసేవాడని, అతని పేరు దాదాకోండ్కేలాగుంటుందనీ విన్నాను. లక్కీగా ఇక్కడ నాకు పరిస్థితులు కలిసొస్తున్నాయి.

అయితే రేపట్నుంచి ఈ ఇంట్లో జరిగే సీన్లన్నీ ఇలాగే ఇంప్రొవైజ్ చేసుకోవచ్చన్నమాట అనుకుంటున్నాను.

తర్వాత సీను పెద్దపట్నంలో ఉన్న ఆ ముసలి ఆచార్యులుగారింట్లో అని తెల్సి, "ఇక్కడ మొదలెట్టి మంచి మూడ్లో పడ్డాం గదా మళ్లీ ఏంటీ షిఫ్టింగూ?" అంటా చిరాకుపడ్డాను.

దగ్గరకొచ్చిన అసిస్టెంట్సు, "నీలవేణిని చూడ్డాని కొచ్చే ఆ ముసలి పెళ్లికొడుకు వేషం పట్టాభి అనే ఆ రాజమండ్రి ఆయనకిచ్చేరు గదాండీ?" అన్నారు అప్పుడే వచ్చిన ప్రొడ్యూసర్ రవికిషోర్‌గారు.

"ఔనండీ?" అన్నాను.

"ఆయన ఆఫీసులో ఈవేళొక్కరోజే శలవు దొరికిందంట. ఇంక తర్వాతంటే ప్రాబ్లమంట," అనేసెళ్లిపోయేరా కిషోర్‌గారు.


శ్రీపాద పట్టాభిగారు మంచి స్టేజి ఆర్టిస్టు. ఆయన గాకుండా ఆ వేషం ఇంకెవరు చేసినా బాగోదనిపించిన నేను సరేమరి బయల్దేరమన్నాను.

ఎంతో దూరంగాదు ఈ మానేపల్లినించి రెండు కిలోమీటర్ల దూరమే ఆ పెద్దపట్నం ఊళ్లోకి.

ఆ బ్రాహ్మలవీధిలో ఉన్న పేరిశాస్త్రిగారి పాతింటి ముందు ఇలా కారు ఆగిందో లేదో ఇలా దిగుతున్న నాకు పరుగెట్టుకుంటూ ఎదురొచ్చేసినా పట్టాభిగారు చాలా సందడి చేసేస్తున్నాడు. చూస్తున్న జనాల్తో, "మా ఫ్రెండ్సైన బాపు రమణల తర్వాత నాకిష్టమైన కుర్రోడీ వంశీ," అంటా ఇంకా ఏదేదో మాటాడేస్తుంటే ఆగమంటూ సైగ చేసిన నేను, "అక్కడ మాంచి మూడ్‌లో పని మొదలెట్టినోడ్నల్లా మధ్యలో ఆపేసి రావాల్సొచ్చింది మీకోసం," అంటా చిరాకుపడ్డాను.

నాతో పాటు అందర్నీ నవ్వించేసినా పట్టాభిగారు, "మా నాటకాల ఫ్రెండు మీ ఏడిద నాగేశ్వర్రావెలా గున్నాడు? ఇప్పుడు నాటకాలోడు అనగూడదేమో *శంకరాభరణం* తీసిన పెద్ద ప్రొడ్యూసరు గదా?" అంటా అప్పుడే దిగిన మేకప్ నాగేశ్వర్రావు దగ్గరికి పరుగెట్టుకుంటూ వెళ్లి, "ముందు నాకు రుద్దెయ్యం డబ్బాయ్," అంటున్నాడు.

ఫస్ట్ షాట్ కెమెరామేన్ హరికి చెబుతూండగా మొన్న తీసిన ఆలాపనకి రైల్వే పర్మిషన్లు తెచ్చినా




జి.ఎన్. మూర్తి వచ్చేడు. నీలవేణి వేషమేసే ఆ గుంటూరు సంధ్యకి తండ్రి వేషమేస్తున్న ఈ మూర్తి మంచి స్టేజీ ఆర్టిస్టు.

అందర్నీ ఆ ఇంటి అరుగుమీదకి తీసుకెళ్లి తన చుట్టూ కూర్చోబెట్టుకున్న భరణి సీన్ చదవడం మొదలెట్టేడు.

తన డైలాగులు ప్రాక్టీస్ చేస్తున్న సంధ్య దగ్గర కొచ్చిన ఆ ముసలి శాస్త్రిగారు, "అమ్మాయ్ నన్ను పెళ్లి చేసుకుంటావా మరి?" అన్నారు.

హుషారైన సంధ్య "మీరెప్పుడడుగుతారా అని చూస్తున్నాను తాతయ్యగారూ," అంది.

దాంతో చాలా హుషారెక్కిపోయిన శాస్త్రిగారు ఆ పిల్ల వెనకాలెనకాలే తిరగడం మొదలెట్టేడు. వేషం చిన్నదే అయినా చాలా తమాషాగా చేసుకుంటా పోతున్నాడా పట్టాభిగారు.

ముఖం కడుక్కుంటున్న సుందరం కళ్లల్లోకి వచ్చెళ్లిపోయినట్టు నటిస్తా, "తువ్వాలు తువ్వాలు," అంటున్నాడు.

"పరికిణీ పరికిణీ," అంటుంది సంధ్య.

"తువ్వాలు తువ్వాలు."

"పరికిణీ పరికిణీ."

ఇదిలా జరుగుతూ ఉండగా పెద్ద కర్రట్టుకొచ్చిన మూర్తి ఆ సుందరం మోచేతి మీదేసేడు.

"సీను బావుందయ్యా," అంటా వచ్చిన హరి అనుమోలు, "తర్వాత సీను కూడా ఈ ఇంట్లోనేనా?" అన్నాడు.

"ఔను ముందు రోడ్డుమీద ఈ ప్రసాదు సుధాకర్ని మోసుకొచ్చి అరుగుమీద పారేసే షాట్స్ తీసేక అరుగు మీద కంటిన్యూ చేద్దాం," అన్నాను.

ఆ దొడ్లోంచి హాలు దాటుతుంటే సంధ్యని తన వాలుకుర్చీ పక్కన కూర్చోబెట్టుకున్న ముసలి శాస్త్రి, "మరెప్పుడు చేసుకుందాం పెళ్లీ," అంటుంటే నవ్వాగని సంధ్య, "ఈ డైరెక్టరుగారో గంట బ్రేక్ ఇస్తే మధ్యాహ్నం నుంచే చేసేసుకుందారి," అంటుంది.

ఆడోళ్లతో బిందెల్తో చావబాదించుకున్న ఆ సీతారావుడ్ని భుజమ్మీదేసుకుని ఆ సుబ్బారాయుడి గుడి

వీధిలో మోసుకొచ్చే షాట్ తియ్యడం అయ్యేకా, థబాల్మంటా అరుగుమీద పారేస్తే ఆ చప్పుడుకి నీలవేణి పరుగెట్టుకుంటా వచ్చే షాటు.

సీతారావుడు వేషమేసే శుభలేఖ సుధాకర్ని కింద పడేసేటప్పటికి నడుం విరిగినంత పనైందతనికి.

గబగబా అతని దగ్గరెల్లిన నేను, "సారీ సుధాకర్, దెబ్బలు బాగా తగుల్తున్నాయి నీకు," అన్నాను.

నవ్వేసి దులుపుకుంటున్న సుధాకర్, "నన్నేం పట్టించుకోకండి సార్. నాకేరెక్టరలాంటిదీ సినిమాలో. సీను పండుతుందా లేదా... ముందు అది చూసుకో వాలి మనం," అంటా మోచేతి మట్టిని దులుపుకుంటు న్నాడు.

అక్కడ్నించి బయల్దేరి మళ్లీ సుందరం ఇంటి లొకేషనైన బోళ్లోరి పాతింట్లోకొచ్చాక నా పక్కనే ఉన్న భరణిగారు, "మన యూనిట్ వెహికిల్సూ, ఆర్టిస్టులూ వచ్చి రెడీ అవ్వడానికి ఎంత లేదన్నా గంట పడ్తుంది గదా?" అన్నాడు.

"అవును పడితే?" అన్నాను.

"ఇందాక మీరన్న ఆ మరాఠీ దాదాకోండ్కే గురించి నాకు తెల్సింది కొంచెం చెప్పనా?" అంటా మొదలెట్టేడా తనికెళ్ల భరణి.

"ఆ దాదాకోండ్కే స్టేజ్ నించి వచ్చిన ఆర్టిస్టు. వరసగా ఎనిమిది సిల్వర్ జూబిలీ మరాఠీ సినిమాలు చేసేడు. ఏక్తాశివ్, సదాశివ్, పండు హవల్దార్, రామ్ రామ్ గంగారామ్ ఈ సినిమాలన్నీ ఆయనవే. ఆయన సినిమాలు చాలావరకూ ఇప్పుడు మన్లా పల్లెటూరి సినిమాలే. ఆయన చేసినవన్నీ పల్లెటూరి అమాయ కుడి కారెక్టర్లు. ఈయన సినిమా రిలీజ్ అవుతుందంటే అమితాబ్‌బచ్చన్ సినిమాలు కూడా వెనక్కి జరిగేవి," అంటా ఆగేడు.

కళ్లు మూసుకుని అంతా విన్న నేను, 'పొద్దు ట్నుంచీ షూటింగ్ చూసి రియాక్టవుతున్న జనం మరింతగా నవ్వేలా ఇంప్రొవైజ్ చెయ్యాలి,' అనుకుం టుండగా దిగిపోయినా అక్కిరాజుగారు, "ఆ పెద్ద పట్నంలో షూటింగ్ లాగించొచ్చేసేరంట గదా?... ఎక్కడ చూసినా మనోళ్లే. ఏ ఇబ్బందీ పెట్టరులెండి," అంటా ఒకమూల దులుపుకుని కూర్చుంటుండగా యూనిట్ వేన్ దిగింది.

నాగరా ఆపరేటర్ బాలన్‌ని పిల్చి పాటలు వెయ్య మన్నాను.

వింటున్న అక్కిరాజుగారు, "బాగున్నాయండీ ఎవరో అచ్చం బాలసుబ్రమణ్యంలాగే పాడేడుగానీ ఆయన కాదుగదా?" అంటుంటే మళ్లీ ఆ ఇళ్ల గుమ్మాల దగ్గర నిలబడి పోయిన ఆడజనం పాటలు వింటున్నారు.

అన్నీ విన్నాక అందరి మధ్యలోకెళ్లిపోయినా అక్కి రాజు వాళ్లలో ముప్పై అయిదేళ్ల ఆడమనిషిని పట్టు కుని, "ఏంటి వరం పాటలెలాగున్నాయి?" అంటుంటే బాగున్నాయంటే బాగున్నాయంటన్నారంతా.

మొత్తానికా ముదునూరి అక్కిరాజుగారొచ్చాక సందడి పెరిగిందక్కడ.

నా దగ్గరకొచ్చిన భరణి, "హీరోయిన్ అర్చన వచ్చింది వెళ్లి సీన్ చెప్పిరానా?" అంటా వెళ్లబోతుంటే ఆ మనిషే వచ్చేసింది.

పెళ్లి చేసుకుంటానని ప్రామిస్ చేసిన ఆ ముగ్గురు ఆడోళ్ల తొడల మీద పుట్టుమచ్చలు లేవు. ఇటుపక్క జూస్తే వెంకటరత్నం ఊళ్లోకి దిగిపోయేడు. ఇంకా ఊళ్లోంచి జంపై పోవడం బెటరనుకుని సామాన్లన్నీ సర్దేసుకుని పడవల రేవు దగ్గరకి పరుగె డ్తుంటే ఆ ఇంటెనక దడిలో స్నానం చేస్తున్న ఆ అమ్మాయి తొడ మీద పుట్టుమచ్చ కనపడ్డంతో ఆగిపోయి వెనక్కొచ్చేసేడు.

బట్టలు మూట కేరేజీకి కట్టుకున్న ఆ సైకిల్ని సుందరం టైలరింగ్ షాపు అరుగుమీద జారేసి లోపలి కొచ్చిన బట్టల సత్యం వెంకటరత్నం ఇంట్లోకి అద్దెకి దిగిన ఆ మనిషి పేరు సుజాత అని స్కూల్ టీచర్. మొన్నే అద్దెకి దిగింది అంటా ఇన్ఫర్మేషనిచ్చి వెళ్లిపో యేడు.

దాంతో చాలా హుషారెక్కిపోయిన సుందరం ఇస్త్రీ చొక్కా వేసేసుకుని ఆ సుజాత స్కూల్‌కి బయల్దేర బోతుంటే కుట్టమంటూ జాకెట్టు గుడ్డ పట్టుకు నొచ్చింది సుజాత. ఆ మనిషే సుజాత అని తెలీని

సుందరం ఇష్టానికి ప్రవర్తిస్తా నోటికొచ్చింది వాగేస్తా, "తప్పుకోవమ్మా అవతల స్కూలుకి టైమవుతుందీ," అంటున్నాడు. కాస్త కొలతలు తీసుకోమంటే టేపు పట్టుకుని ఆ సుజాత జబ్బలూ, చేతులూ కొలిచేసి నోటికొచ్చింది చెప్పేస్తుంటే బొగ్గుముక్కతో ఆ కొలతలు తలుపు మీద రాసుకుంటున్నాడు సీతారావుడు.

"ఇదీ ఇప్పుడు తియ్యాల్సిన సీను," అంటా చెబుతుంటే మొత్తం వింది అర్చన. ఇప్పుడు షాటేంటో కనుక్కుని లైటింగ్ చేస్తున్నాడు హరి. హీరోయిన్ వచ్చిందంట అనేసి గుమ్మాల దగ్గర గుమిగూడి పోతున్న ఆడ జనంలో పక్కీధిలో వాళ్లు కూడా వచ్చి చేరిపోయేటప్పటికి... సందడే సందడి.

రిహార్సలు చేస్తున్న షాట్ చూసి వాళ్లంతా నవ్వుతుంటే మరింత ఇంప్రొవైజైపోతుందది.

అలాగా సీను పూర్తయ్యేటప్పటికి నవ్వులే నవ్వులు. ఆ మరాఠీ దాదాకోండ్కేగారు గుర్తుకొచ్చేస్తున్నారు. 'ఇలాగ ప్రతి సీనూ చూస్తూ రేపు హాల్లో జనం ఇలాగ నవ్వుతూ ఉంటే నేనెంత బాగా పెంచుకుంటూ పోవచ్చూ,' అనుకుంటున్నాను.

నేననుకుంటున్నది నిజమే. తయారైపోయిన సినిమా రేపు హాల్లోకెళ్లిపోయాక ఏమీ చెయ్యలేం. ఇప్పుడే చెయ్యాలి ఏంచేసినా అనుకుంటా సీన్లు తీస్తా ఉంటే సందడి మామూలుగా లేదు.

*

పత్సమట్ల శ్రీహరిరాజుగారి కొబ్బరితోట. దాని మధ్యలో ఉన్న పెంకుటిల్లు నాగమణిది. మేనెల ఎండలైనా గాలి బానే ఉంది. ఇంటి ముందు గుట్టలు, గుట్టలు కింద పోసేసున్న కొబ్బరికాయల్ని ఒలుస్తా జనాలు. నల్ల గళ్లచీర కట్టేసుకుని ఆ ఒలుస్తున్న జనాలకి పనులు పురమాయిస్తా తిరుగుతున్న నాగమణికి సైకిలు బెల్లు వినిపించేటప్పటికి తల తిప్పి చూసింది.

నలిగిపోయిన మల్లు చొక్కా, పట్టాపట్టీల డ్రాయరేసుకుని ఆ తోట మధ్యలో తన బట్టలమూట సైకిలు తొక్కుకుంటూ వచ్చేస్తున్న బట్టల సత్యం నాగమణి పక్కనే సడన్ బ్రేకేసి దిగిపోతా ద్వారపూడి సంతలో



కొత్తగా కొనుక్కొచ్చిన జాకెట్టు గుడ్డ చూపిస్తా లౌక్యంతో తెగ మాటాడేస్తున్నాడు.

పూర్తిగా వినకుండా ఆడిచేతిలో ఎర్రగుడ్డ లాక్కుని పక్కకి విసిరేసినా నాగమణి, "మొన్నామధ్య మూడు గజాలు కొని తడిపితే ఒక్క జాకెట్టయింది," అనేటప్పటికి, "ఇదిగో నాగమణీ! ఈసారలా జరిగితే చెప్పుచ్చుక్కొట్టు. నా గజంబద్ద మీద ఒట్టు. మొన్న సత్యం రాజుగారింట్లో పెళ్లైతే అరవై గజాలిచ్చేను."

"ఏంటీ! జాకెట్లకా, లేకపోతే తలుపులకీ ద్వార బంధాలకీ కట్టేరా?... ఇదిగో సత్యం కొనూ కొనూ అంటా నా ప్రాణాలు తీస్తావ్. తీరా నీతో చింపించు కున్నాక ఏ పాలకొల్లో, నర్సాపురమో వెళ్లి కుట్టించు కోవాలి. అసలీ ఊళ్లో సరిగా కుట్టే సచ్చినోడేడీ?"

"మన సుందరంగాడున్నాడు గదా?"

"ఎవడూ సుందరవా? ఆడికిస్తే బట్ట మీద ఆశ వదులుకోవాల్సిందే ఎదవ సచ్చినోడు."

"కుట్టడం బానే కుడతాడు. కాకపోతే కొంచెం బద్దకం... లేకపోతే ఫస్టుక్లాసైన టైలరైపోవాల్సినోడు కదా?"

"ఆడూ వద్దూ, నువ్వూ వద్దూ. అంతగా అయితే నేనసలు రైకలేసుకోడమే మానేస్తాను," అనా నాగమణి అనేటప్పటికి అది వింటూ ఊహల్లోకెళ్లిపోతున్నాడా బట్టల సత్యం-

ఆ కోనసీమ పల్లెటూరైన ఆ మునేపల్లి వీధుల్లో జాకెట్లేకుండా తిరుగుతున్న ఆ నాగమణి వేషంలో ఉన్న వై. విజయని ఊహించుకుంటా ఒకటే కంగారు పడిపోతున్నాడా బట్టల సత్యం.

"కథ వెళ్తుందిగానీ ట్విస్టులు తక్కువగా ఉన్నాయి," అంటుంటే విన్న కెమెరామేన్ హరి, "ట్విస్టులు లేకపోతే మట్టుకి ప్రతి సీనూ పండుతుంది గదా?" అన్నాడు.

"సరే మరి," అంటా షాట్ పెట్టడానికెళ్తుంటే నన్నే ఫాలో అవుతున్నతను, అరుగుమీద కూర్చున్న యువ నిర్మాతల్ని పలకరిస్తా వెళ్లేడు.

*

చీకటి పడబోతుంది. గోదాట్లో గాలివాటం పెరిగింది. సీనంతా అయిపోయిందిగానీ మిగిలి పోయిన రెండు క్లోజప్స్‌నీ డే లైట్లో తియ్యడానికి మేనేజ్ చేస్తున్నాం.

ఈలోగా వచ్చిన ప్రొడక్షన్ మేనేజర్ రవి, "దీప రాజమండ్రిలో రైలు దిగి బయల్దేరిన విషయం మీకు చెప్పమన్నారు సత్యంగారు," అనేసెళ్లిపోయేడు.

షూటింగైపోయేటప్పటికి చీకటి పడిపోయింది. ఎక్కిన కారు బయల్దేరింది. రాజోలు వెళ్లడానికింకా తొమ్మిది కిలోమీటర్లు మధ్యలో తాటిపాక సెంట రొకటి. ఈ కారు తొందరగా వెళ్తే బాగుండ్ను. చెలం గారెక్కడో రాసింది ఈ టైములో భలే గుర్తొస్తుంది...

రైల్లో రెండు రోజులు ప్రయాణం చేసి స్టేషన్లో దిగుతామా, జట్కా తొందరగా ఇంటికెళ్లకపోతే చిరాకు.

చీకట్లో ముందుకెళ్తున్న కారు డ్రైవరు అబ్బుల్తో, "స్పీడు పెంచెహే," అంటున్నాను.

అదేదో తమిళ సినిమాలో, సినిమా షూటింగు సీను గుర్తుకొస్తుంది...

అందాల యువరాణి 'దీప' స్వయంవరానికొచ్చిన ఇరవైమంది రాకుమారులు ఎడాపెడా ఉన్న సింహా సనాల వరసల్లో కూర్చుని ఉన్నారు. ఇంతలో వచ్చిన ముఖ్యమంత్రి, "ఇప్పుడు రాకుమారి తమ చేతిలో ముత్యాలదండని విసురుతారు. అది ఏ రాకుమారుడి మెడలో పడితే ఆయనే రాకుమారిని వివాహమాడ బోయే వరుడు."

సభ మొత్తం మహా నిశ్శబ్దం. అందమైన తెల్లటి పొగల మధ్యలో స్లోమోషన్‌లో నడుచుకుంటూ వచ్చిన అందాల రాకుమారి దీప శరీరం పాలగులాబీ రంగులో మెరిసిపోతుంది. బొద్దుగా పరమ ముద్దుగా ఉన్న ఆమె శరీరం మీదున్న బంగారపు నగలు మెరుస్తున్నాయి.

బోల్డు పరిమళాలు పరమాద్భుతంగా గుభాళి స్తున్నాయి. ఒలికిపోతున్న చంద్రకాంతిలాంటి చిరు నవ్వుతో సభాప్రాంగణంలో కొచ్చినా అందాల దీప తన చేతిలో ముత్యాలహారాన్ని స్లో మోషన్లో విసిరితే అదెళ్లి స్వయంవరానికొచ్చిన రాకుమారుల మెడల్లో కాకుండా ఆ షూటింగు చూడ్డానికొచ్చిన కమలహాసన్ మెడలో

పడింది. అది చూసినా అందాల దీప కళ్లలో అందం ఎలా వర్ణించాలింక?

కారు రాజోలు ఊళ్లోకొచ్చిందిగానీ, కరెంటు లేదు.

"ఏంటీ చీకటి?" అన్నాను.

"సాయంత్రం ఆరు నించి ఎనిమిదిదాకా పవర్ కట్ గదండీ ఊళ్లో... వచ్చేస్తదండీ, ఎనిమిదవ్వొస్తుంది గదా," అంటున్నాడా అబ్బులు.


నేనుండే ఆ వెంకట్రావుగారి డాబా ముందు కారాగింది. నాతో పనుండి అక్కడకొచ్చిన సత్యంగారూ, తోట యాదూ బయటే కనిపిస్తే వాళ్లతో అలా మాట్లాడుతుండగా ఒక అంబాసిడరొచ్చాగింది. దాంట్లోంచి దిగిన ప్రొడక్షన్ మేనేజర్ స్వామి, "దీప గారొచ్చారు," అంటుంటే చూశాను.

ఆ కారు చీకట్లో అంబాసిడర్ కారు డోరు ఓపెనైన సౌండు, తర్వాత చక్కని సెంటు పరిమళం. అందాల రాణి దీప నా దగ్గరొస్తున్న అలజడి.

గుండెలు గమ్మత్తుగా కొట్టుకుంటున్నాయి. పోయిందెదవ కరెంటు. తిట్టుకుంటుండగా ఒక్కసారిగా కరెంటొచ్చింది.

ఆ వీధి దీపాల వెలుగులో ఆ దీపని చూసిన నా గుండెలాగినంత పనయ్యింది.

దాదాపు కల్పనారాయ్ అంత లావుందా దీప. నిజమేనా?




ఈ లావుపాటి మనిషా దీప???

పొద్దుటే ఉన్న షూటింగ్ ఈ లావుపాటి మనిషి నెట్టుకుని ఎలా చెయ్యను??

అసలు నిద్రపట్టడం లేదా రాత్రి.

ఎలాంటి షాట్స్ అనుకున్నానీ దీపమీద! దుంగ లాగైపోయి వచ్చినీ మనిషి మీద ఎలా తియ్యాలవి?... ఇప్పుడా భరణినీ కెమెరామెన్ హరినీ పిలిస్తే నాతోపాటు ఏడవడం తప్ప ఏం చేస్తారాళ్లు?

ప్రొడ్యూసర్స్‌లో ఒకరైన రవికిషోర్‌గార్ని పిల్చి ఆ దయ కేరెక్టర్‌కి ఇంకో మనిషిని పెట్టుకుని ఇంకో షెడ్యూల్ చేద్దాం అందారంటే ఆళ్లు మొదట్లోనే చెప్పేసేరు బడ్జెట్టు గురించి.

పరుపుమీంచి లేచి కూర్చున్న నా దగ్గరకొచ్చిన మదన్, "ఊరి చివరున్న ఆ వెంకటరమణా థియేటర్లో కాసేపు కూర్చుని వద్దామా?" అన్నాడు.

సరే పదమని లేచేను.

శివకోడు వేపెళ్లే దార్లో ఆ బస్టాండ్‌కి ముందున్న ఆ వెంకటరమణా థియేటర్ని ఇక్కడ మాకు షూటింగ్‌లో హెల్ప్ చేస్తున్న ఆ ముదునూరి అక్కిరాజుగారు లీజ్‌కి తీసుకుని నడుపుతున్నాడు.

వెనకటికో విచిత్రం జరిగింది. పాత హిందీ సినిమా కొహ్రా ఆంధ్రదేశం మొత్తమ్మీద ఒక్క రాజమండ్రిలో మటుకు వందరోజులాడిందంట. అలాగ రేచుక్క సినిమా ఈ రాజోలు వెంకటరమణా థియేటర్లో ఏడాది నుంచి ఆడుతుంది.

చాలా రాత్రయ్యింది గాబట్టి అప్పుడో సైకిలూ, అప్పుడో మనిషీ వస్తా వెళ్తా వున్నారా రోడ్డుమీద. బస్టాండ్లో ఆగిన లాస్ట్ బస్‌లోంచి దిగిన జనాన్నెక్కించుకున్న ఒక జట్కా, ఒక రిక్షా నెమ్మదిగా వెళ్తున్నాయి మా ముందు నించి.

ఆ థియేటర్ దగ్గరదాకా వెళ్లినోడ్నల్లా వెనక్కి తిరిగితే నన్నే ఫాలో అవుతున్నాడా మదన్.

'ఏం చేస్తాం అలా సర్దేసుకోవాలంతే. ఈ జరిగింది మనసులో పెట్టుకు పనిచేస్తే మొత్తం పాడవుద్ది,' అనుకుంటా లోపలికొచ్చి పరుపుమీద పడ్డాను.

ఐపోలేదింకా...

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America

# 23వ తానా మహాసభలు

అంజయ్య చౌదరి లావు
తానా అధ్యక్షులు

జూలై 7th to 9th, 2023

రవి పొట్లూరి
తానా కాన్ఫరెన్స్ కో-ఆర్డినేటర్

## తెలుగు పరివ్యాప్తి కమిటీ ఆధ్వర్యంలో

# కథాకేళి పోటీలు

| బాల్య విభాగం | కౌమార విభాగం | యౌవన విభాగం |
| --- | --- | --- |
| 12 ఏళ్ళు లోపు వయసు వారికి | 13 నుండి 19 ఏళ్ళు వయసు వారికి | 20 ఏళ్ళు వయసు పైబడిన వారికి |

ట్రోఫీ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతివారికి యోగ్యతాపత్రాలు అందజేస్తాం.

ENTRY FREE

**Last date for registration: 31 May 2023**

పోటీలు (జూమ్) ఆన్‌లైన్‌లో జూన్ 24, 25వ తేదీలలో నిర్వహించబడతాయి

Register your entry by scanning the above QR Code

మరిన్ని వివరాల కోసం ఈమెయిల్ మరియు ఫోన్ ద్వారా సంప్రదించండి
సతీష్ కొమ్మన sateesh@gmail.com or (214) 554-2355
చినసత్యం వీర్నపు satyam.veernapu@gmail.com or 817-247-0254

**సతీష్ కొమ్మన**
ప్రాంతీయ ప్రతినిధి, డల్లాస్
+1 (214) 554-2355

**చినసత్యం వీర్నపు**
సమన్వయకర్త, తెలుగు పరివ్యాప్తి
+1 (817) 247-0254

**డా. ప్రసాద్ తోటకూర**
నిర్వాహకులు, ప్రపంచ సాహిత్య వేదిక

**శ్రీ చొక్కాపు వెంకట రమణ**
కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము
## Telugu Association of North America

# 23వ తానా మహాసభలు

అంజయ్య చౌదరి లావు
తానా అధ్యక్షులు

**జూలై 7th to 9th, 2023**

రవి పొట్లూరి
తానా కాన్ఫరెన్స్ కో-ఆర్డినేటర్

## కథలు చెప్పటంలో ఈ కళలు వాడాలి

### 4M - LAP TOP

ఈ సాంకేతిక పదాన్ని గుర్తు పెట్టుకోండి



**M**IMICRY ధ్వన్యనుకరణ



**M**IME మూకాభినయం



**M**AGIC ఇంద్రజాలం



**M**ASKS ముఖ తొడుగులు



**L**ITERATURE RYTHOME భాషా విన్యాసం



**A**RTS & CRAFTS చిత్రకళ-చేతి పనులు



**P**UPPETRY చిట్టీ బొమ్మలాట



**T**OYS ఆట బొమ్మలు



**O**RIGAMI కాగితంతో బొమ్మలు



**P**OP UP BOOKS పాప్ అప్ బుక్స్

ఈ ప్రక్రియలలో మీకు తేలిక అనిపించే, మీకిష్టమైన వాటిని ఉపయోగించి కథ చెప్పవచ్చు.

సతీష్ కొమ్మన
ప్రాంతీయ ప్రతినిధి, డల్లాస్

చినసత్యం వీర్నపు
సమన్వయకర్త, తెలుగు పరివ్యాప్తి

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America

# 23వ తానా మహాసభలు

అంజయ్య చౌదరి లావు
తానా అధ్యక్షులు

జూలై 7th to 9th, 2023

రవి పొట్లూరి
తానా కాన్ఫరెన్స్ కో-ఆర్డినేటర్

## తెలుగు పరివ్యాప్తి కమిటీ ఆధ్వర్యంలో

# కథాకేళి పోటీలు

## తెలుగులో కథలు చెప్పే పోటీ ఎందుకు?


'కథాకేళి' తెలుగులో కథలు చెప్పే పోటీ. కథలు చెప్పటం మన ప్రాచీన సంస్కృతి. మన తాత ముత్తాతల నుంచి మనకు సంక్రమించిన వారసత్వం. మన సంప్రదాయాలను, ఆచారాలను, అభిరుచులను ముందు తరాలకు పరిచయం చేసే ప్రక్రియ. కథలు చెప్పడం ఒక విద్యా పరికరం. తెలుగు భాష మీద పట్టును కలిగించి, జ్ఞాపక శక్తిని పెంచే కళ. భావ ప్రకటనా పటిమను పెంపొందించే ప్రయోగం. మానవ సంబంధాలను మెరుగు పరిచే మాధ్యమం. ఉత్తమ వ్యక్తిత్వాన్ని, మనోబలాన్ని, ఆత్మవిశ్వాసాన్ని బలపరిచే సాధనం. సభా కంపం పోగొట్టి, వక్తృత్వ ప్రతిభను పెంచి, ధైర్యంగా తలెత్తుకుని నిలబడేలా చేసే ఆయుధం. కథను సంక్షిప్తంగా చెప్పటం - విస్తరించి వినిపించడం కథాకేళి పోటీలోని ప్రయోగం. ఇది తెలుగు భాషా ప్రియులకు మంచి ఫలితాలను ఇచ్చే ప్రయత్నం.

## నియమ నిబంధనలు

1. ప్రవాస అమెరికాలో నివసిస్తున్న వారు మాత్రమే అర్హులు
2. పోటీలు (జూమ్) ఆన్‌లైన్‌లో జూన్ 24, 25వ తేదీలలో నిర్వహించబడతాయి
3. ఈ 'కథాకేళి' లో 100 కథలు ఉన్నాయి. అన్నీ పది పంక్తులకు మించని కథలే!
4. ఏ కథ అయినా ఉన్నది ఉన్నట్టుగా చెప్పాలనుకుంటే అర నిమిషంలో అయిపోతుంది.
5. అయితే పోటీలో - కథని రెండు నిముషాలకు తక్కువ కాకుండా విస్తరించి చెప్పాలి. మూడు నిముషాలకు మించకుండా ముగించాలి.
6. కథను విస్తరించటం వలన మీ ఊహాశక్తి, సృజనాత్మకత పెరుగుతుంది. భాష విస్తృతమవుతుంది. కొత్త పదాలు వాడకంలోకి వస్తాయి.
7. ఈ 'కథాకేళి' పుస్తకం మీకొక మార్గదర్శి మాత్రమే.
8. బాల్య, కౌమార, యౌవన వయోవర్గాల వారు ఎవరైనా ఈ పుస్తకంలోని 100 కథలలోని ఏ కథని అయినా ఎంపిక చేసుకుని చెప్పవచ్చు.
9. ఇవే కాక మీకు వచ్చిన, తెలిసిన ఏ కథని అయినా చెప్పవచ్చు. నిడివి రెండు నిముషాలకు తగ్గ కూడదు. మూడు నిముషాలకు మించ కూడదు.
10. ఒకరు ఒక కథ చెప్పటానికి మాత్రమే అర్హులు
11. మీరు తీసుకునే కథాంశం. కథ చెప్పే తీరు. భావప్రకటన. అభినయం. కంఠ స్వరంలో మార్పులు. వస్త్రధారణ. మీరు కథకు ఉపయోగించే పరికరాలు - వీటిని న్యాయనిర్ణేతలు పరిగణనలోకి తీసుకుంటారు.
12. తెలుగు భాషను పటిష్ట పరుచు కోవటానికి వ్యాకరణంతో పని లేని ఉపకరణం 'కథాకేళి' తెలుగులో కథలు చెప్పే పోటీ. మీరూ, మీ పిల్లలు 'కథాకేళి' పోటీలో తప్పక పాల్గొని. తెలుగు భాషకు హారతి పట్టండి.

సతీష్ కొమ్మన
ప్రాంతీయ ప్రతినిధి, డల్లాస్

చినసత్యం వీర్నపు
సమన్వయకర్త, తెలుగు పరివ్యాప్తి




*Haasini Paparaju*

# Dear martyr,

*Recall, gentle martyr, that warmth-tinged emptiness*
*Of a shut eye?*
*We live yet under that very blood-bathed sky.*
*Dear comrade,*
*Our memories, now smudged*
*With your sacrifice and countless, gory generations,*
*Have come and gone-*
*Together,*
*We've uprooted vices long built in this bottomless Cavity,*
*Yet still they construct;*
*Alas,*
*They impale foundations of infatuation into unsteady topsoil,*
*Unwilling to dig deeper to reason;*
*They drill, instead, the practice of brand, of color, of privilege*
*Into vulnerability of their own making;*
*They yet divide fruitless acres of vitreous flesh*
*(Which you strove so selflessly to transcend) -*
*Still they are high-hearted than virtue and responsibility.*
*Alas,*
*A species lives isolated in this covered vision-globe*
*Thinking, embarrassingly, they rule all inside it*
*(How crude!);*

*Unaware are they of the sliding Door -*
*That of the hundred starved follicle-guards,*
*And the open world they obscure beyond -*
*Still,*
*I remember as if it were yesteryear, friend,*
*Our journeys to show our people the Land lost,*
*Beyond this familiar stink of greed and discrimination,*
*Beyond the dark vision-lids and gatekeepers (ready to lash!)-*
*Your speech's passion, your words' shivering-hot touch*
*With my now-lost belief that Man could live but here,*
*In this shallow, shallow hut.*
*Alas,*
*In final,*
*I'm afraid to attend you, Selfless One -*
*It is apparent your sacrifice lies gravely unknown,*
*Engraved in cursive, a lunar lei of a billion white lies*
*(But what could have been done?)-*
*Goodbye then, gentle soul,*
*Bid adieu to the Equal World,*
*The Sunny World,*
*Our immature Mirage of equality and progression -*

*Till I see your form hence,*
*Till you see me thence.*



*These poems are excerpted from Haasini Paparaju's poetry book Erelong. Her debut collection of poetry, Erelong explores the importance of self-knowledge and rethinking how we characterize emotions, development, maturity, and humility. Haasini Paparaju is a high school junior, fond of writing and passionate about its role in changing opinions, people, and societies.*

*You can reach out to her at poethaasini@gmail.com (her twitter handle is @poethaasini). Erelong is available for purchase at amazon.com.*



శ్రీ అట్లూరి & జలపతి

# ఔను, వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు!

***కొంతకాలం మల్టీస్టారర్ మంత్రం... ఆ తర్వాత పాన్ ఇండియా చిత్రాల జపం. అలాగే గతంలో పరభాషా చిత్రాలు తరుచుగా తెలుగు రీమేక్ అవుతుండేవి. ఇప్పుడు పరభాషా హీరోలే తెలుగు దర్శకులకు డేట్స్ ఇస్తున్నారు. ఎప్పటికప్పుడు సినిమా ఇండస్ట్రీలో కొత్త కొత్త రీతులు... కొత్త కొత్త పంథాలు...***

సూపర్ స్టార్ రజినీకాంత్ నుంచి దుల్కర్ సల్మాన్ వరకు అందరూ తెలుగు దర్శకులతో సినిమాలు చేస్తున్నారిప్పుడు. ఇంకా చెప్పాలంటే తెలుగు దర్శకులే ఇప్పుడు వేరే భాషలకు చెందిన హీరోల వద్దకు వెళ్లి డేట్స్ అడుగుతున్నారు. పాన్ ఇండియా ట్రెండ్ జోరందుకున్నాక.. ఇండియన్ ఇండస్ట్రీలో ఉన్న హద్దులు చెరిగిపోయాయి. దర్శకులు, హీరోలు ఇంతకుముందులా కాకుండా మిగతా ఇండస్ట్రీల వారితో కలిసి పనిచేసేందుకు రెడీ అయిపోతున్నారు. దీంతో ఎవరూ ఊహించని కొత్త కాంబోలు తెరపైకి పుట్టుకొస్తున్నాయి.

ఈ ట్రెండ్‌కి తెలుగులో ఒక విధంగా వంశీ పైడిపల్లి, వెంకీ అట్లూరి ఊపు తెచ్చారు అని చెప్పొచ్చు. మహేష్‌బాబుతో సినిమా క్యాన్సిల్ అయ్యాక ఏమి చెయ్యాలో పాలుపోని వంశీ పైడిపల్లి దృష్టి తమిళ హీరోలపై పడింది. అక్కడ అతని ప్రయత్నాలు ఫలించాయి. అలా వరిసు అనే సినిమా కార్యరూపం దాల్చింది. తెలుగులో వారసుడు, తమిళంలో వారసు అంటూ రూపొందించి ఈ ఏడాది సంక్రాంతికి విడుదల చేసి విజయం సాధించారు వంశీ పైడిపల్లి.

వంశీలాగే దర్శకుడు వెంకీ అట్లూరి ధనుష్‌కి వెళ్లి కథ చెప్పి ఒప్పించుకున్నారు. అలా వచ్చిందే సార్/వాతి అనే చిత్రం. మాస్టారు మాస్టారు... అనే పాట తెలుగునాట మార్మోగింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదలైన సార్ మంచి హిట్. అలా వంశీ, వెంకీ ఇద్దరూ తమిళ హీరోలతో సినిమాలు తీసి సక్సెస్ అయ్యారు.

ఈ విజయాలతో అటు తమిళ హీరోలకు, ఇటు తెలుగు దర్శకులకు ఒక కొత్త మార్గం దొరికినట్లయింది. తెలుగులో అప్పటికప్పుడు తమకు డేట్స్ ఇచ్చేందుకు ఏ హీరో లేకపోతే తమిళ, మలయాళ హీరోలతో సినిమాలు చేసుకునే వెసులుబాటు దర్శకులకు చిక్కింది. ఇక తెలుగులో మార్కెట్ పెంచుకునేందుకు, సులువుగా భారీ పారితోషికం అందుకునేందుకు అక్కడి హీరోలకు అవకాశం వచ్చింది. ఎందుకంటే, మన తెలుగు నిర్మాతలు

భారీగా పారితోషికం ఇస్తారు. దాంతో ఇప్పుడు తమిళ, మలయాళ హీరోలు తెలుగు దర్శకులతో సినిమాలు చేసేందుకు రెడ్ కార్పెట్ పరిచారు. ఇక మన డైరెక్టర్స్ కూడా అటు పరిగెత్తు తున్నారు.

### రజినీకాంత్‌తో బాబీ

ఈ సంక్రాంతికి వీరసింహారెడ్డితో గోపీచంద్ మలినేని, వాల్తేరు వీరయ్యతో బాబీ... బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్స్ అందుకున్నారు. అయితే వీళ్లు తమ కొత్త చిత్రాలను ఇంతవరకు ప్రకటించలేదు. తాజాగా వీరిద్దరూ తమిళ ఇండస్ట్రీపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. సూపర్‌స్టార్ రజినీకాంత్ మరోసారి యాక్టివ్‌గా మారారు. వరుసగా సినిమాలు చేస్తున్నారు. యువ దర్శకులతో పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

ఆయనకి దర్శకుడు బాబీ టేకింగ్ స్టయిల్ నచ్చిందట. మెగాస్టార్ చిరంజీవిని వాల్తేర్ వీరయ్యగా చూపించిన తీరు రజినీకాంత్‌ని ఆకట్టుకొంది. దాంతో, బాబీని పిలిపించుకొని కథ తయారుచేసుకోమని చెప్పారు. ఇప్పుడు బాబీ అదే పనిలో ఉన్నారు. దిల్ రాజు నిర్మాతగా వ్యవహరించనున్నట్లు సమాచారం. గతంలో రజినీకాంత్ తెలుగులో పెదరాయుడు వంటి సినిమాలు చేసినా... ఆయనస్ట్రయిట్ తెలుగు సినిమాలు చేసి దశాబ్దాలే అయింది.

### విజయ్‌తో గోపీచంద్ మలినేని

వారసుడు సినిమా తెలుగులో పెద్ద హిట్ కాదు. కానీ ఆయనకి ఆ సినిమాతో 120 కోట్ల పారితోషికం లభించింది. అలాగే తమిళంలో మంచి విజయం సాధించింది. దాంతో, మరోసారి తెలుగు దర్శకులతో పనిచేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు దళపతి విజయ్. ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో లియో చేస్తున్నారు విజయ్. దర్శకుడు గోపీచంద్ మలినేని ఓ కథ వినిపించారని, స్క్రిప్ట్ నచ్చడంతో విజయ్ నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు తెలిసింది. కాబట్టి లియో తర్వాత ఆయన గోపిచంద్‌తో కలిసి ఈ చిత్రం చేయనున్నట్లు సమాచారం.

గోపీచంద్‌కి కూడా తెలుగులో పెద్ద హీరో డేట్స్ దొరకడడం లేదు. అందరూ వేరే చిత్రాలతో బిజీగా ఉన్నారు. సో, విజయ్ నుంచి పిలుపు రావడమే పెద్ద విజయం.

### ధనుష్‌తో శేఖర్ కమ్ముల

సార్ సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన ధనుష్ ఒకవిధంగా చెప్పాలంటే అంతర్జాతీయ నటుడు. సొంత భాష తమిళంతో పాటు బాలీవుడ్, హాలీవుడ్ చిత్రాల్లో కూడా నటించారు. ఇపవిడు తెలుగులో పాగా వేస్తున్నారు. తన రెండో తెలుగు







చిత్రంగా శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో చెయ్యనున్నారు. నిజానికి శేఖర్ కమ్ముల, ధనుష్ సినిమానే సార్ కన్నా మొదలుకావాలి. కానీ, స్క్రిప్ట్ వర్క్‌కి తనకి చాలా టైం కావాలని శేఖర్ కమ్ముల కోరడంతో లేట్ అయింది. దీన్ని పాన్ ఇండియా చిత్రంగా మలుస్తున్నారు కమ్ముల. జులై నుంచి షూటింగ్ మొదలవుతుంది.

నాగచైతన్యతో లవ్ స్టోరీ తీసిన వెంటనే శేఖర్ కమ్ముల పాన్ ఇండియా లెవల్లో ఒక సినిమా తీయాలనే ఉద్దేశంతో ధనుష్‌ని సంప్రదించారు. అలా శేఖర్ కమ్ముల మొదటి పాన్ ఇండియా చిత్రంగా ఇది రూపొందనుంది.

### సూర్యతో చందూ మొండేటి

తమిళ హీరో సూర్య నేరుగా తెలుగులో ఓ చిత్రం చేయాలని చాలా ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారు. గతంలో రామ్‌గోపాల్‌వర్మ డైరెక్షన్‌లో రక్తచరిత్రలో నటించారు. కానీ అది ఒక భాగం మాత్రమే ఆడింది. ఆ తర్వాత రాజమౌళి, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో సినిమాలు అనుకున్నా అవి కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు *కార్తికేయ 2* దర్శకుడు చందూ మొండేటితో ఒక సినిమా చేసేందుకు ఒప్పుకున్నట్లు సమాచారం. త్వరలో నాగచైతన్యతో ఒక మూవీ తీస్తున్నారు. ఆ సినిమా పూర్తి అయ్యాక సూర్యతో మూవీ ఉంటుంది.

### దుల్కర్ సల్మాన్‌తో వెంకీ అట్లూరి

వెంకీ అట్లూరి కూడా మరోసారి ఇతర చిత్రసీమలకు చెందిన హీరోల వైపే చూస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలే ధనుష్‌ని సార్‌గా తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన వెంకీ తన కొత్త చిత్రాన్ని మళ్లీ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలోనే చేయనున్నారు. ఇప్పటికే ప్రకటన వచ్చింది. అయితే, హీరో ఎవరు అనేది వెల్లడించలేదు. ఈ ప్రాజెక్ట్ కోసం మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్‌ని వెంకీ సంప్రదించాడట. దుల్కర్‌కి ఇప్పటికే తెలుగులో మంచి మార్కెట్, క్రేజ్ ఉంది. మహానటిలో నటించి ఆ తర్వాత సీతారామంతో భారీ హిట్ అందుకున్నారు దుల్కర్. అందుకే, వెంకీ మంచి కథ చెప్తే దుల్కర్ కాదనడు.

### కార్తీ, పరశురామ్ కాంబో


దర్శకుడు పరశురామ్ తన కొత్త చిత్రాన్ని విజయ్ దేవరకొండ హీరోగా తీయనున్నారు. కాకపోతే, ఆ సినిమా ప్రారంభం అయ్యేసరికి మరో ఏడాది పడుతుంది. ఈ గ్యాప్‌లో తమిళ హీరో కార్తీని కలిసి కథ చెప్పి ఒప్పించారు. 14 రీల్స్ పతాకంపై ఈ సినిమా ఉంటుంది. కార్తీ తెలుగువారికి బాగా ఇష్టమైన తమిళ హీరో. తెలుగులో కూడా ఊపిరి వంటి చిత్రాల్లో నటించారు కార్తీ.

ఇప్పటికే శివ కార్తికేయన్ తెలుగు దర్శకుడు అనుదీప్ (*జాతిరత్నాలు* ఫేమ్) దర్శకత్వంలో ప్రిన్స్ అనే చిత్రంలో నటించారు. ఇక కమల్ హాసన్ గతంలో ఎన్నో తెలుగు చిత్రాల్లో నటించారు. కానీ ఆయన ఇపవిడు తెలుగులో ఏ సినిమా ప్లాన్ చెయ్యడం లేదు. మలయాళ నటులు మోహన్‌లాల్, ఫహద్ ఫాజిల్ తెలుగులో నటిస్తున్నారు కానీ హీరోగా కాదు. మొత్తమ్మీద పరభాషా హీరోలతో సినిమాలు చేసేందుకు మన దర్శకులకు, నిర్మాతలకు రూట్ చేరువైంది. వాళ్లు కూడా మన నిర్మాతలు అందించే భారీ డబ్బు, గౌరవం, కల్పించే సదుపాయాలకు ముచ్చటపడుతున్నారు.

మన తెలుగు పెద్ద హీరోలు మహేష్‌బాబు, రామ్ చరణ్, ఎన్టీఆర్, ప్రభాస్, అల్లు అర్జున్ పాన్ ఇండియా చిత్రాల మోజులో ఉన్నారు. దాంతో, వాళ్లు చేసే సినిమాల సంఖ్య తగ్గింది. సో, చాలామంది దర్శకులకు పెద్ద హీరోలతో సినిమాలు చేసే అవకాశాలు తగ్గాయి. దాంతో, వారి చూపు అటువైపు పడింది.

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666   +1 424-253-0800**

CURIE LEARNING
learning with the leader ...

# WE ARE LOOKING
## for FRANCHISEE PARTNERS



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

### OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**